بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి: 7

సంచిక : 20

వార్షిక చందా 575/-రూ॥

19 మే, 2022 క్రీ, శ. 17 షవ్వాల్ 1443 హి, ఖ. 19 హిజ్రత్, 1401 హి, శ.


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَمَنۡ اَظۡلَمُ مِمَّنِ افۡتَرٰی

عَلَی اللّٰہِ کَذِبًا اَوۡ کَذَّبَ بِاٰیٰتِہٖ ؕ

اِنَّہٗ لَا یُفۡلِحُ الظّٰلِمُوۡنَ ۝

**అనువాదం:** అల్లాహ్‌కు అబద్ధమును అంటగట్టిన వాడు లేదా అతని సూక్తులను నిరాకరించు వాని కంటే అన్యాయుడు ఎవడుండ గలడు. నిశ్చయముగా అన్యాయులు విజయమును పొందలేరు.

**(అన్ఆమ్: 22).**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ

وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

---

నిష్టాపరుల విశిష్టతలలో ఒక విశిష్టతను గూర్చి అల్లాహ్ తాలా తెల్పుచూ నిష్టాపరులను ప్రాపంచిక వ్యామోహాలకు దూరంగా ఉంచుతూ వారి కార్యాకలాపాలను స్వయముగా తానే చూసుకుంటానని తెలుపెను.

## హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశములు:-

తన మాటలు చేతలు ఒకదానికొకటి ఎంతవరకు అనుకూలముగా ఉన్నాయో మానవుడు పరిశీలించుకోవడంలోనే దైవభీతి గలదు. ఒకవేళ అతని మాటలకు, చేతలకు అనుకూలమైన పోలికలు లేకున్నచో అతడు దేవుని ఆగ్రహానికి గురి అవుతాడని భావించాలి. ఒకరి హృదయము అత్యంత మలినముగా యుండి, వాక్కు అతి పావనముగా ఉన్నను అట్టి హృదయానికి దేవుని దృష్టిలో ఏమాత్రం విలువ ఉండదు. పైగా వారు దేవుని ఆగ్రహాన్నికి ఆజ్యం పోసినవారగుదురు. కావున నా జమాఅత్ సభ్యులు నా వద్దకు కేవలం విత్తింపబడుటకు వచ్చినారని, ఫలితముగా ఫలముగల వృక్షముగా మారుదురని భావించవలెను. కావున ప్రతి ఒక్కరు తన అంతరంగికము ఎలా ఉన్నదో ? బహిరంగము ఎలా ఉన్నదో? క్షుణ్ణముగా పరిశీలించుకోవలెను. ఒకవేళ మన జమాఅత్ సభ్యుల అంతరంగికము ఒక విధముగా, బహిరంగము మరో విధముగా ఉన్నచో వారి అంతిమం కూడ శ్రేయస్కరంగా ఉండదు. అల్లాహ్ ఇలా చేయకుండుగాకా! ఒక జమాఅత్ సభ్యుల హృదయాలు కూడ విశ్వాస రహితముగా యుండి కేవలం వాగ్దానాలకు మాత్రమే పరిమితమైనచో అట్టి వారిని అతడు పట్టించుకోడు, అతడు స్వయంభుడు. బదర్ యుద్దంలో విజయం చేకూరునని భవిష్యవాణి చేయబడింది, నలువైపుల నుండి విజయ సంకేతముల దృశ్యం కనువిందు చేయుచుండెను. అయినా కూడ ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎక్కిఎక్కిపడుచూ రోదిస్తూ దుఆలు చేసిరి. విజయం చేకూరునని వాగ్ధానం చేయబడినప్పుడు మరల రోదిస్తూ దుఆ చేయవలసిన అవసరం ఎందుకు? అని హజ్రత్ అబూబకర్ సిద్దిఖ్ (రజి) ప్రశ్నించగా, ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతడు స్వయంభుడు. బహుశా అతని వాగ్దానంలో ఏదేని అర్థం గాని నిబంధన కూడ ఉండవచ్చును కదా! అని సమాధానమిచ్చిరి.

### నిష్టాపరత శుభములు:-

మనము నిష్టాపరత, పవిత్రతలో ఏ స్థాయికి చేరుకున్నాము? అని ఎల్లప్పుడు గమనించుకుంటూనే ఉండాలి. పవిత్ర ఖుర్ఆన్‌యే ఇందుకు ప్రామాణికం. నిష్టాపరుల విశిష్టతలలో ఒక విశిష్టతను గూర్చి అల్లాహ్ తాలా తెల్పుచూ నిష్టాపరులను ప్రాపంచిక వ్యామోహాలకు దూరంగా ఉంచుతూ వారి కార్యాకలాపాలను స్వయముగా తానే చూసుకుంటానని తెలుపెను. అతడు తెల్పినట్లుగా వ మయ్ యత్తఖిల్లాహ్ యజ్అల్లహు మఖ్రజన్ వ యర్జుక్‌హు మిన్ హౌస్ లా యఅతసిబు (అత్తలాక్:3,4) ఏ వ్యక్తి అల్లాహ్‌కు భయపడునో అతడికి కష్టాలలో ఉన్నప్పుడు అల్లాహ్ తాలా అతనికి కొరకు సన్మార్గాపు దారులను తెరుచును. వారి కొరకు వారి ఊహకందని పద్దతిలో సంపదను సమకూర్చును. అనగా అల్లాహ్ తాలా నిష్టాపరుని వేచి ఉంచుకుండా వారి నిత్యవసరాలను కూడ తీర్చునని ఒక సంజ్ఞ చేయడం జరిగింది. ఉదా॥ ఒక వ్యాపారస్తుడు కల్తిచేయనిచో తన వ్యాపారం నడవదని భావించి, కల్తి చేయడం మానకుండా అబద్దమాడుటకు తప్పని పరిస్థితులను కారణాలుగా చూపును. కాని ఇది ఎంత వరకు సత్యం కాదు. అల్లాహ్ తాలా స్వయముగా నిష్టాపరున్ని పోషించును, న్యాయానికి భిన్నముగా ప్రోత్సహించునట్టి చర్యల నుండి వారిని రక్షించును. ఎవరైన అల్లాహ్‌ను వీడినచో అల్లాహ్ కూడ వారిని వీడునని జ్ఞప్తియందుంచు కోగలరు. కరుణామయుడు వీడినచో దుష్టుడు తప్పకుండా తన బంధాన్ని జోడించును.

---

ఒక విధముగా చూసినచో తక్కువ తినడం, తక్కువగా మాట్లాడడం, తక్కువ నిద్రించడం,మానవ సంబంధాలలో తగ్గింపు చేసుకోవడం వంటి నాలుగు ముఖ్యాంశాలు రమజాన్‌లో భాగమైనాయి. ఈ నాలుగు ఆంశాలే చాలా ముఖ్యమైనవి.

(గత సంచిక తరువాత) ఎందుకనగా రోజు మొత్తం ఏమి తినకుండా త్రాగకుండా ఉండాలి. పైగా మానవ సంబంధాలు కూడ తక్కువగానే ఉంటాయి. అదే విధముగా రమజాన్ మాసంలో తక్కువగా మాట్లాడడం జరుగుతుంది. అందుకే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకానొక సందర్భములో ఈ విధముగా తెలిపారు: ఉపవాసం అనగా మానవుడు తన నోటిని తినడం త్రాగడం నుండి కాపాడుకోవడం కాదు, ఉపవాసం అనగా అసభ్యపద జాలం నుండి తమను తాము అదుపు చేసుకోవడం. కావున ఉపవాసం పాటించు వారు పనికిమాలిన మాటల నుండి దూరం ఉండడం, తగాదలు, గొడవల నుండి దూరంగా ఉండడం, అదే విధముగా అశ్లీల సంభాషణల నుండి దూరంగా ఉండడం కూడ తప్పనిసరి. ఇలా రమజాన్‌లో తక్కువగా మాట్లడడం ఉంటుంది. ఒక విధముగా చూసినచో తక్కువ తినడం, తక్కువగా మాట్లాడడం, తక్కువ నిద్రించడం, మానవ సంబంధాలలో తగ్గింపు చేసుకోవడం వంటి నాలుగు ముఖ్యాంశాలు రమజాన్‌లో భాగమైనాయి. ఈ నాలుగు ఆంశాలే చాలా ముఖ్యమైనవి. మానవ జీవితంలో అవినాభావ సంబంధాన్ని కల్గియున్నవి. కావున ఒక ఉపవాసుడు ఈ నాలుగు సు:ఖ ప్రాయసాలను తగ్గించుకున్నచో అతనిలో కష్టాలను భరించు సామర్ధ్యం పెరుగుతుంది. అప్పుడే అతడు జీవితంలో ఎదురయ్యే ప్రతి కష్టాన్ని అతడు ఎంతో ధైర్యముగా ఎదుర్కొని అందులో విజయాన్ని సాధిస్తాడు. (తఫ్సీరే కబీర్, సంపుటి 2, పుట 376, ప్రచురణ 2010)

---

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా ఉల్లేఖించారు:రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖానా కాబా చుట్టు ప్రదక్షణలు చేశారు. ఆ సమయంలో హుజూర్ (స) ఒంటెపై కూర్చొని ఉన్నారు. హుజూర్ (స) హజరే అస్వద్ వద్దకు వచ్చిన ప్రతి సారి తమ చేతిలో ఉన్నటు వంటి ఒక వస్తువును దానివైపు చూపుతూ అల్లాహ్ అక్బర్ అని పలికేవారు.

హజ్రత్ సయ్యద్ జైనులాబిదీన్ వలిఉల్లాహ్ షా గారు ఇలా తెలిపారు: పై హదీస్‌లో అనారోగ్యముని ఎక్కడ ప్రస్తావించబడలేదు కాని అబూ దావూద్ రజి మాత్రం పొందుపర్చిన హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఉల్లేఖనంలో ఈ పదాలు గలవు. అన్న రసూల ల్లాహి సల్లల్లాహు అలైహి వసల్లమ ఖదిమ మక్కత వహువ యష్తకీ ఫతాఫ అలా రాహిలతిహీ అనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాకు చేరుకున్నారు. ఆ సమయంలో హుజూర్ (స) అనారోగ్యంతో ఉన్నారు. కావున హుజూర్ (స) తమ ఒంటెపై కూర్చొని ప్రదక్షణలు చేశారు. ఒక వ్యక్తి సుదూర ప్రయాణం చేసి మక్కాకు చేరుకున్న తరుణంలో అనారోగ్య మునకు గురైనచో ఇస్లామీయ ధర్మశాస్త్రము వారికి సౌకర్యవంతమైన అవకాశాన్ని కల్పించింది. వారిని హజ్ యాత్ర పుణ్యము నుండి నివారించలేదు. అలాంటి వారు తమ ఒతాము ప్రయాణించిన సాధనాల ద్వారా ప్రదక్షణలు చేయువచయ్చును.

హజ్రత్ ఉమ్మే సల్మా రజి ఇలా ఉల్లేఖించారు: నేను అనారోగ్యముగా ఉన్న విషయాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియ జేయగా, ఒంటెపై కూర్చొని ప్రదక్షణలు చేయమని హుజూర్ (స) అదేశించారు. అలా నేను ప్రదక్షణలు పూర్తి చేశాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖానా కాబా ప్రక్కన నమాజ్ చదువుచున్నారు. హుజూర్ (స) **వత్తూరి వ కితాబిన్ మస్తూరిన్** పఠించారు. (బుఖారి)


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

సంపాదకీయం:- (ఖిలాఫత్ దినోత్సహంను గూర్చి)
(గత సంచికత తరువాత)

అప్పుడు మౌల్వీ ముహమ్మద్ అహ్సాన్ అమ్రూహి గారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్ (రజి) గారి పేరును సూచించిరి. మీరు బైఅత్ తీసుకోగలరని జమాఅత్ బలవంతము చేసెను. నాకు బైఅత్ పదములు కూడ గుర్తు లేవని వారనిరి. బహుశా మౌల్వీ సర్వర్ అహ్మద్ షాహ్ గారు నేను చదివింతుననిరి. అల్లాహ్ తాలా తమ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మాటను పూర్తి చేయుచు ద్వితీయ శక్తి కొనసాగుటలో కుట్రలు పన్నుటకు కృషి చేసిన వారి కుట్రలను విఫలము చేసెను. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం మృతి తరువాత రెండవ సారి ప్రవక్తుత్వ విధానములో ఖిలాఫత్‌ను మరల స్థాపించెను. ఖిలాఫత్ నుండి దూరమైన వ్యక్తులు కూడ ధార్మిక, ప్రాపంచిక గొప్ప విద్యావంతులై యుండిరి. విద్యావంతులే కాక, అనుభవజ్ఞులై, ధనవంతులు, గొప్ప స్థాయి కలిగిన వారై యండిరి. అంజుమన్ సంపదను తమ అధీనములో చేసుకొని యుండిరి. అయినను వారు వరుసగా విఫలమైనారు. ద్వితీయ ఖిలాఫత్ ఎన్నుకోబడిన తరువాత మౌల్వీ గారు అక్కడి నుండి, ఖాదియాన్‌ను విడి పోయిరి. ఈ తిరస్కృతులు ఖిలాఫత్ వ్యవస్థను అంతము చేసిన తరువాత కూడ పెద్ద పెద్ద కుట్రలు పన్నినారు. అయినను సదా విఫలమునే చవి చూసినారు. ఎందుకు? ఎందుకనగా ఖిలాఫత్‌ను కొనసాగింతునని అల్లాహ్ తాలా వాగ్దానము చేసియుండెను. వీరు అన్ని విధాలా విఫలమై, ఖాదియాన్ ను వీడి పోవుచున్నప్పుడు, ఖజానాను ఖాళీ చేసిరి. వెళ్లేటప్పుడు తాలీముల్ ఇస్లాం భవనము వైపు సంజ్ఞ చేయుచు పది సం॥ల లోపు ఈ భవనములను ఆర్యులు, క్రైస్తవులు ఆక్రమించుకొందురని అనిరి. *(ఖుత్బాతె మహ్మూద్ 18 పుట 72-75)*

కాని అల్లాహ్ తాలా ఎంత గొప్పగా తన వాగ్దానమును పూర్తి చేయునో చూడగలరు. ఏ విధముగా తన రసూల్ సల్లల్లాహు అలైహి వసల్లం మాటను పూర్తి చేయును. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ద్వారా అందించిన శుభవార్తను పూర్తి చేయడమే కాక నేటికి క్రొత్త రీతిలో పూర్తి చేయుచున్నాడు. ఆ పది సం॥లు గడిచినవి, తరువాత అనేక దశాబ్దములు కూడ గడిచినవి. నేటికి 101 సంవత్సరములు గడిచినవి. అతి కఠిన పరిస్థితులలో కూడ ఖాదియాన్ ప్రగతి చెందుచున్నది. ఇందులో దేశ విభజన కూడ యున్నది. అప్పుడు జమాఅత్ అక్కడి నుండి వెళ్లవలసివచ్చెను. త్యాగపూరిత జీవితము గడుపుటకు అక్కడ కొన్ని వందల వ్యక్తులను మాత్రమే వదలవలసివచ్చెను. ఇప్పుడైతే ఖాదియాన్‌లో క్రొత్త క్రొత్త ఆధునిక భవనములు నిర్మించబడుచున్నవి. ఒక్క పాఠశాలను ఆక్రమించుట గురించి మాట్లాడుచుండిరి. కొన్ని కోట్ల పెట్టుబడితో క్రొత్త పాఠశాలలు నిర్మించబడుచున్నవి. అల్లాహ్ తాలా కృపానుసారము అక్కడ ప్రచార కార్యక్రమములు కూడ చాలా విస్తరించినవి. ఖాదియాన్‌లో కాక ప్రపంచములోని ఇతర అనేక దేశములలో అహ్మదియ్యా ఖిలాఫత్‌తో ముడిపడియున్న జమాఅత్ అనేక అంతస్తుల భవనములు అల్లాహ్ తాలా సహాయ, సహకారమునకు నిదర్శనముగా నిలుచుచున్నవి. ప్రపంచములోని ప్రతి మతస్తునికి ఇస్లాం అందమైన సందేశము అందుచున్నది. అహ్మదియ్యా ఖిలాఫత్‌తో గల దైవ సహాయ సన్నివేశములను మనము ప్రతి రోజు తిలకించుచున్నాము.

అహ్మదియ్యా ఖిలాఫత్‌తో ముడిపడియున్న వారికి అల్లాహ్ అందించుచున్న శుభములతో జర్మనీ కూడ ఖాళీగా లేదు. ఇప్పుడే కొద్ది రోజుల క్రితం జర్మనీలోని రెండు ఉపశాఖలు అన్సారుల్లాహ్, లజ్న ఇమాయిల్లాహ్ సంయుక్తముగా ఐదు అంతస్తుల ఒక భవనము కొనుగోలు చేసెను. 1.7 మిలియన్ లేదా 17 లక్షల యూరోలతో కొనుగోలు చేయనైనది. ఖిలాఫత్ వ్యతిరేకులు ఒక్క రూపాయి కంటే తక్కువ నగదును వదిలి, ఇప్పుడు ఈ వ్యవస్థ ఎలా కొనసాగునని హాస్యించిరి. ఆ ఖిలాఫత్‌తో సంబంధము గల ఒక దేశ రెండు ఉపశాఖలు ఒక విశాలమైన ఐదు అంతస్తుల భవనమును 19 కోట్ల రోపాయల వ్యయముతో కొనుగోలు చేసెను. ఇప్పుడిది అల్లాహ్ అనుగ్రహము, అహ్మదియ్యా ఖిలాఫత్ సహాయము కాక మరేమిటి ? ఖిలాఫత్‌తో విడిపోయిన వారి కేంద్ర వ్యవస్థ కూడ చిన్నాభిన్నమైనది. వారిలో గల సత్యస్వభావికులు లేదా వారి సంతానమునకు పశ్చత్తాపము కలిగినప్పుడు నేడు కూడ వారిలో నుండి కొందరు బైఅత్ చేసిన అహ్మదియ్యా జమాఅత్‌లో ప్రవేశించి, ఖిలాఫత్ పతాకము నీడన చేరుచున్నారు.

నేడు ఇస్లాం ప్రచార కార్యము అహ్మదియ్యా ఖిలాఫత్ వ్యవస్థ ఆధ్వర్యములోనే అగుచున్నది. ప్రపంచములో ఇస్లాంను అవనిందకు గురిచేయుచున్నప్పుడు ఇస్లాం అందమైన చిత్రమును అహ్మదియ్యా జమాఅతే ప్రదర్శించుచున్నది. అందుకే అల్లాహ్ తాలా స్వయంగా అహ్మదియ్యా ఖిలాఫత్ సత్యమును ప్రపంచముపై నిరూపించుచున్నాడు. అల్లాహ్ ఏ విధముగా జమాఅత్ సత్యముతో పాటు ఖిలాఫత్‌నకు సహకరించునో తెలుపు కొన్ని సంఘటనలు చాలా ఆశ్చర్యకరముగా యుండును. అహ్మదియ్యా జమాఅత్ సత్యమునే కాక ఖిలాఫత్‌తో సహాయ, సహకారమును కూడ అల్లాహ్ చూపుచున్నాడు. ఇతరులకు చూపుచు, సత్యస్వభావము గల వ్యక్తుల సందేహములను నివృత్తి చేయుచున్నాడు. ఒకటి రెండు సంఘటనలను నేనిక్కడ ప్రస్తావింతును.

ఆఫ్రికాలో ఒక దేశము నైజేరియా గలదు. అక్కడి మన ముబల్లిఫ్ ఇట్లు వ్రాసిరి. క్రొత్తగా చేరినవారి శిక్షణ శిబిరంలో పది మంది ఇమాములతో పాటు ఒక వుగ్నా (రాబన్రఖు) గ్రామ సర్పంచి కూడ హాజరైరి. ఈ శిక్షణ తరగతి ఇమామ్‌ల కొరకు నిర్వహించబడినది. ఇమామ్ బదులు మీరు స్వయముగా ఎందుకొచ్చినారని వారిని ప్రశ్నించగా వారిట్లనిరి. ఇది ఇమాముల తరగతి అని నాకు తెలుసు. కాని నిన్న రాత్రి తరగతిలో పాల్గొనవలెనని నేను ఇమామ్‌నకు సందేశము పంపగా తరగతిలో పాల్గొనుటకు అతడు నిరాకరించి, ఇట్లనెను. నగరములోని వహాబీలైన సున్నీ ఉలమాలు అహ్మదీయులు అవిశ్వాసులని నాకు చెప్పినారు. కనుక అహ్మదీయులు ఎలా అవిశ్వాసులగుదురని నాకు చాలా ఆశ్చర్యము కలుగడమే కాక తీవ్ర బాధ కలిగినది. అహ్మదీయులు అవిశ్వాసులైనచో సర్పంచిగా ప్రచారము చేయు అనుమతి వారికి నేనిచ్చినాను. కనుక నేను రెట్టింపు అవిశ్వాసుడనైతిని. అందుకే నేను రాత్రికి చాలా దుఆ చేసితిని. ఆఫ్రికా వాసులు నిరక్షరాస్యులు, అవివేకులని కొందరందురు. గ్రామములో యుంటున్న ఈ సర్పంచి కూడ ఎక్కువ చదువుకోలేదు కావచ్చును. కాని అల్లాహ్ తాలా భయముండెను, సత్యస్వభావికులై యుండిరి. వారిట్లనిరి. నేను రాత్రి చాలా దుఆ చేయుచు అల్లాహ్‌తో మార్గదర్శనము కోరుచు నిద్రకు ఉపక్రమించితిని. రాత్రి నేను స్వప్నములో ఇట్లు చూచితిని. మొదట నా గృహములో ఆకాశము నుండి నక్షత్రములు దిగినవి. అనంతరం వాటి వెనుకనే చంద్రుడు. నేను వాటిని సమీపము నుండి చూచుచున్నాను. కాని వాటిలో కాంతి లేదు. అనంతరం అకస్మాత్తుగా ఆకాశము నుండి తెల్లటి దుస్తులు ధరించిన ఒక వ్యక్తి నా గృహములో దిగెను. గృహములో వారు దిగగానే నక్షత్రములు, చంద్రుడు అన్ని కాంతివంతమయ్యెను. గృహము మొత్తం కాంతులతో ప్రకాశించడం మొదలయ్యెను. వీరు అహ్మదీయులకు చెందిన వ్యక్తి అని నా హృదయములో గట్టిగా ఆలోచన కలిగెను. నేను ముందుకు వెళ్లి మీరు అహ్మదీయుల శిక్షకులా! ఖలీఫానా! అని అడిగితిని. ఇంతలోనే నేను నిద్ర లేచితిని. మురబ్బి గారు వారికి ఫోటోలను చూపించిరి. అల్బమ్ చూపగా నా ఫోటోపై తమ వ్రేలు పెట్టి పదే పదే ప్రమాణము చేయుచు ఆకాశము నుండి దిగుచున్నట్లు నేను వీరినే చూచినాను. వీరి రాకతోనే నా గృహము కాంతివంతమైనదని అనిరి.

గేంబియా అమీర్ (అధ్యక్షులు) ఇట్లు వ్రాసిరి. ఒక గ్రామము సాంబా బాయిన్ (ఖాఎఎఖ వీఖ్రఎవఅ)లో సందేశము అందించబడెను. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఆగమనము గురించి వారికి చెప్పి, జమాఅత్‌లో ప్రవేశించుటకు గల బైఅత్ నిబంధనలను వారికి వినిపించబడెను. అప్పుడు గ్రామ ఇమామ్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ నిస్సంకోచముగా ఇట్లనిరి. ఇమామ్ మహ్దీ అవతరణ గురించి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి చేసిరి. నేడు మొదటి సారి ఇమామ్ మహ్దీ అగమనము గురించి వారు వింటున్నారు. అహ్మదియ్యాత్‌ను చూచినప్పటి నుండి చాలా ప్రభావితమైనారు. మరల ఇట్లనిరి. అహ్మదీయులు మాత్రమే నిజమైన ముస్లిములు. ఎందుకనగా వారి వద్ద ఖిలాఫత్ శక్తి గలదు. అది అందరిని ఒకే హారములో పొదిగెను. వారికి నా గురించి చెప్పబడినప్పుడు, చిత్రము చూపబడినప్పుడు మేము వీరిని రోజు చూస్తాము, ఈ వ్యక్తిని ప్రతి రోజు టి.వి.లో చూస్తాను. అనంతరం సుమారు 350 మంది మొత్తం బైఅత్ చేసి అహ్మదియ్యా జమాఅత్‌లో ప్రవేశించిరి. పవిత్ర ఖుర్ఆన్ అనువాదమును 3 భాషలలో వారు చూచినప్పుడు అహ్మదియ్యాతే నిజమైన ఇస్లాం అని అనిరి. అహ్మదీయులు చేయునట్లు ఏ వర్గమునకు అనుగ్రహము లభించడం లేదు. నిజమైన ఇస్లాం ఇదే, ఇతర మౌల్వీలు మమ్ములను మోసము చేయుచున్నారని తెలుపుచు తాము అహ్మదియ్యాత్‌లో స్థిరముగా యుందుము, వెనుకడుగు వేయమని చివరలో అనిరి.

ఇప్పుడు ఇదే ప్రయాణములో ఆఖిన్ (ఖుఖిఫ్ర్తవఅ) మస్జిద్ ప్రారంభోత్సవము సందర్భమున, హనావ్ (ఖుఖుబ) మస్జిద్ ప్రారంభోత్సవము సందర్భమున వివిధ తరగతులకు చెందిన ప్రాంతీయ ప్రజలుండిరి. రాజకీయవేత్తలు కూడ యుండిరి, వ్యాపారులు కూడ యుండిరి, (10వ పేజిలో ) (2వ

# జుమా ప్రసంగము

రెండు రోజుల ముందు మార్చి 23వ తేది. ఈ రోజున జమాఅత్‌లో మసీహ్ మౌవూద్ దినోత్సహంగా జరుపుకుంటారు. ఈ తేదినే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మొదటిసారి బైఅత్ తీసుకున్నారు. అల్లాహ్ అనుగ్రహం వలన ఈ రోజును పురస్కరించుకొని జమాఅత్‌లో జల్సాలు నిర్వహించుకుంటారు. ఆయా జల్సాలలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటనలు, కాలాన్ని అనుసరించి వారి అవతరణ యొక్క ఆవశ్యకత, వారిని గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన భవిష్యవాణులను, వారి జీవితానికి చెందిన అనేక ఆంశాలను ప్రస్తావించడం జరుగుతుంది.

బరాహీనే అహ్మదియ్యలో కూడ నేను పేర్కొన్నాను. ఇస్లాంకు వ్యతిరేకముగా 6 కోట్ల రచనలు, ప్రచురణలు జరిగాయి. ఆశ్చర్యకర విషయమేమనగా, భారతదేశంలో ముసల్మానుల సంఖ్య కూడ 6 కోట్లే. అనగా వారు (అ) తెల్పుచున్న సమయంలో ముసల్మానుల సంఖ్య 6 కోట్లు ఉండెను. ఇస్లాంకు వ్యతిరేకముగా కూడ ఆ స్థాయిలోనే ప్రచురణలు జరిగాయి. నేటికి వారు రచనల ద్వారా జరుపుతున్న దౌర్జన్యాన్ని ప్రక్కన పెట్టినా కూడ మన వ్యతిరేకులు భారత, పాక్ దేశాలకు చెందిన ఒక్కొక్క ముసల్మానుడి చేతికి ఒక్కొక్క పుస్తకాన్ని అందించారు.

మరల పంజాబీ బాషలో ఒక సామేతను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: " ఊంట్ ఉడాందే ఈ లదే జాందే నే" అనగా ఒంటె ఎంత అరిచినా కూడ యజమాని దానిని చేతితో నిమురుతూ దానిపైనే సామాగ్రిని మోపుతుంటాడు. కావున ప్రజలు ఎంతగా అరిచినా కూడ మీరు సున్నితంగా మరియు ప్రేమగా వ్యవహరించండి అని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హితోపదేశం చేశారు.

కొందరు మిత్రువులుగా వచ్చి మీరు మీ ప్రకటనలను కొద్ది మేరకు తగ్గించుకోండి అని సలహాలు ఇచ్చేవారు. మరి కొందరు ఒకవేళ మీరు ఫలాన ఫలాన విషయాలను వదిలివేసినచో ప్రజలు మీ జమాఅత్‌లో చేరుటకు సిద్ధమైపోతారు అని తెలిపారు. కాని వారు (అ) ఎవరి మాటను పట్టించుకోలేదు. పదే పదే వారు తమ ప్రకటనలను వినిపించేవారు. అందుకు ప్రజలు వ్యతిరేకతను చూపేవారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి గతంను గూర్చి వారు రజి ఇలా తెలిపారు: "ప్రతి చెడు నెమ్మది నెమ్మదిగా పెరుగుతుంది. ఒక వ్యక్తి రాత్రి వేళ సత్యవంతుడై తెల్లవారిన తరువాత చాలా పెద్ద దుర్మార్గుడు మరియు అసత్యం పలుకువాడు కాలేడు. గతంలో మానవుని విషయంలో అబద్ధం పలకనివాడు, ఒక్కసారిగా దేవుని విషయంలో ఎందుకు అబద్ధం అడగలడు."

ఒక నిస్సహాయుడు, ఒక నిరాధారుడు ఖాదియాన్ వంటి నగరంలో అది కూడ వారంలో ఒక రోజు మాత్రమే తపాల వ్యవస్థ నడుచునట్టి నగరం. ఒక్క ప్రైమరి స్కూల్ కూడ లేని నగరం, ఒక్క రూపాయికి లభించే పిండి కూడ దొరకని నగరంలో నిలబడుతాడు. ఆ వ్యక్తి ఒక మౌల్వీ కూడ కాదు, తరగని ఆస్తుపాస్తులు ఉన్నా వ్యక్తి కూడ కాదు.

అదే విధముగా ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా దుఆలను కొనసాగిస్తూనే ఉండాలని నేను మరల గుర్తుచేస్తున్నాను. అల్లాహ్ తాలా ప్రపంచాన్ని వినాశనం నుండి కాపాడుగాకా! మానవులకు తెలివి తేటలను ప్రసాదించుగాకా! వారు తమ సృష్టికర్తను గుర్తించుదురు గాకా!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 25 మార్చి 2022, (25 అమాన్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

రెండు రోజుల ముందు మార్చి 23వ తేది. ఈ రోజున జమాఅత్‌లో మసీహ్ మౌవూద్ దినోత్సహంగా జరుపుకుంటారు. ఈ తేదినే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మొదటిసారి బైఅత్ తీసుకున్నారు. అల్లాహ్ అనుగ్రహం వలన ఈ రోజును పురస్కరించుకొని జమాఅత్‌లో జల్సాలు నిర్వహించుకుంటారు. ఆయా జల్సాలలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటనలు, కాలాన్ని అనుసరించి వారి అవతరణ యొక్క ఆవశ్యకత, వారిని గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన భవిష్యవాణులను, వారి జీవితానికి చెందిన అనేక ఆంశాలను ప్రస్తావించడం జరుగుతుంది. కాలాన్ని అనుసరించి తమ అవతరణ యొక్క ప్రాధాన్యతను గూర్చి ఒకానొక సందర్భములో హుజూర్ (అ) ఇలా తెలిపారు: ఈ కాలంలో అల్లాహ్ తాలా చాలా అధికముగా అనుగ్రహించాడు. తన ధర్మము (అనగా ఇస్లాం ధర్మము) మరియు హజ్రత్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు సహకరించుటలో పౌరుషాన్ని ప్రదర్శించి మీలో మీతో మాట్లాడునట్టి ఒక మానవున్ని ప్రజలను తేజస్సు వైపు ఆహ్వానించుటకు అతడు అవతరింపజేశాడు. ఒకవేళ నేటి కాలంలో అల్లరులు, అలజడులు లేనిచో, ధర్మాన్ని కనుమరుగు చేయుటకు చేయునట్టి ప్రయత్నాలు చేయకుండా ఉన్నచో ఎలాంటి సమస్య ఉండేదికాదు. ఒకరిని అవతరింపజేయ వలసిన అవసరము వచ్చేది కాదు. కాని నేడు మీరు చూస్తూనే ఉన్నారు. నలువైపుల తూర్పు పడమరల నుండి ఇస్లాంను కనుమరుగుచేయు పనిలో ఇతర జాతుల వారు కంకణం కట్టుకొని ఉన్నారు. ఎటువైపు చూసిన కుడివైపు చూసిన, ఎడుమవైపు చూసిన ఇస్లాంను ఎలా అంతం చేయాలని చూడడం కనిపిస్తుంది.

నాటి కాలంలో కూడ ఇదే పరిస్థితి. ఇలాంటి ప్రయత్నాలే జరిగాయి. వారు (అ) ప్రకటన చేసినప్పుడు కూడ అలాగే ఉన్నది. నేడు కూడ అలాగే ఉన్నది. కాని ముసల్మానులు అనబడే అధికులకు ఈ విషయం అర్థం కావడం లేదు.

మొత్తానికి వారు (అ) ఇలా తెలిపారు: బరాహీనే అహ్మదియ్యలో కూడ నేను పేర్కొన్నాను. ఇస్లాంకు వ్యతిరేకముగా 6 కోట్ల రచనలు, ప్రచురణలు జరిగాయి. ఆశ్చర్యకర విషయమేమనగా, భారతదేశంలో ముసల్మానుల సంఖ్య కూడ 6 కోట్లే. అనగా వారు (అ) తెల్పుచున్న సమయంలో ముసల్మానుల సంఖ్య 6 కోట్లు ఉండెను. ఇస్లాంకు వ్యతిరేకముగా కూడ ఆ స్థాయిలోనే ప్రచురణలు జరిగాయి. నేటికి వారు రచనల ద్వారా జరుపుతున్న దౌర్జన్యాన్ని ప్రక్కన పెట్టినా కూడ మన వ్యతిరేకులు భారత, పాక్ దేశాలకు చెందిన ఒక్కొక్క ముసల్మానుడి చేతికి ఒక్కొక్క పుస్తకాన్ని అందించారు. ఒకవేళ అల్లాహ్ తాలా పౌరుషం ఉప్పొగనిచో మరియు ఇన్నా లహు లహాఫిజూన్ అనే వాగ్ధానం సత్యం కానిచో నిశ్చయముగా నేటికి ఇస్లాం ఎప్పుడో ఈ ప్రపంచం నుండి కనుమరుగైపోయేది. దాని ఆనవాళ్ళు కూడ కనిపించేవి కావు. కాని అలా జరుగలేదు. ఎన్నడు జరుగదు కూడ. అల్లాహ్ తాలా యొక్క అభయహస్తం ఇస్లాం ధర్మాన్ని కాపాడుతుంది.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 73)

హుజూర్ (అ) తమ ప్రకటనల తరువాత అల్లాహ్ తాలా వారికి సహాయ సహకారాలు ఏ విధముగా అందిస్తున్నాడు?, అల్లాహ్ తాలా ఖుర్ఆన్ కరీంలో పేర్కొన్న భవిష్యవాణులను తమ పక్షంలో ఏ విధముగా పూర్తి చేయుచున్నాడు?. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణులను కూడ తమ మహ్ది మరియు మసీహ్ పక్షంలో ఏ విధముగా పూర్తి చేస్తున్నాడు? అనే విషయాలను వారు వివరించారు. నేను తెల్పినట్లుగా వివిధ సంధర్భాలలో నిర్వహించే జల్సాలలో ఈ విషయాలను గూర్చి మీరు వినే ఉంటారు. ఎం.టి.ఏలో కూడ కార్యక్రమాలు ప్రసారం చేయబడుతాయి. అందులో కూడ వింటూ ఉన్నారు కావచ్చును. వాటిని గూర్చి వివరముగా తెల్పుతుంటారు. కావున తప్పకుండా వినవలెను.

నేడు నేను కూడ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు తెల్పినటు వంటి కొన్ని విషయాలను మీ ముందు ప్రస్తావించుతాను. ఈ విషయాలు సంఘటనలను హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి స్వయముగా చూసినవి. లేదా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా నేరుగా విన్నవి. మరికొన్ని కథనాలు తెల్పువారు వారి రజికు వినిపించినవి. కథనాలు తెల్పువారు కూడ స్వయముగా చూసిన ఘటనలు ఇవి. ఈ విషయాలను తెల్పువారిలో మనవారు కూడ ఉన్నారు. ఇతరులు కూడ ఉన్నారు. ఈ ఘటనలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యతను తెల్పుచున్న చోటనే అవి మనకు తనను తాను సంస్కరించుకొను మరియు తమ విశ్వాసాన్ని పటిష్టం చేసుకోను వైపు శ్రద్ధను చూపుతున్నాయి. ఒకవేళ వీటిని విన్న తరువాత కూడ మనలను మనం సంస్కరించు కోనిచో, మంచిని పెంపొందించుకోనిచో వాటిని విన్న ప్రయోజనం ఏమి ఉండదు. అందుకే సంస్కరణ దృష్టితోనే ఆ విషయాలను మనం వినాలి. మన విశ్వాసాన్ని పటిష్టం చేసుకోవడం కోసం, వాటిని మన విశ్వాస పటిష్టతకు మార్గదర్శకాలుగా మల్చుకోవడం కోనం నేడు కూడ వినాలి.

ప్రవక్తల వ్యతిరేకులు ప్రవక్తలను గూర్చి ఎల్లప్పుడు ఒకే రకమైన ఆరోపణలు చేస్తుంటారు. ప్రవక్తలు ఏదేని విజ్ఞానం, వివకంను గూర్చి విషయాలను ప్రస్తావించినచో వారికి ఇతరులెవరో నేర్పుతున్నారు అని శత్రువులు అంటూ ఉంటారు. చివరికి ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఖుర్‌ఆన్ కరీం అవతరించినప్పుడు కూడ ఆ కాలం నాటి ప్రజలు ఇలాంటి ఆరోపణలే చేశారు. అనగా నవూజు బిల్లాహ్ హుజూర్ (స) ఇతరులెవరో నేర్పుచున్నారు అని అనేవారు. నిజానికి ఈ గ్రంథం ఎంత గొప్పదనగా ఇందుకు ఉదాహరణను ఎవరు కూడ ప్రవేశ పెట్టలేరు. ఇది అల్లాహ్ తాలా యొక్క చాలెంజ్. మొత్తానికి నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఆధారం చేసుకొని ప్రస్తావించుతాను. హుజూర్ (అ) బరాహీనే అహ్మదియ్యను రచించారు. హుజూర్ (అ) ప్రారంభంలోనే నేను ఇన్ని భాగాలలో రచిస్తాను అని తెలిపారు. కాని ఆ తరువాత వారికి అల్లాహ్ తాలా అవతార పురుషుని స్థాయిని అనుగ్రహించారు. ఆ సమయంలో హుజూర్ (అ) ఇలా తెలిపారు: ఈ విషయాలన్నింటిని నేడు అల్లాహ్ తాలా తన ఆధీనంలోకి తీసుకున్నాడు. ఈ పనిని అల్లాహ్ తాలా తన ఆధీనంలోకి తీసుకున్నాడు. కావున ఇకపై పరిస్థితులకు అనుగుణముగా అతడు నాకు నేర్పించిన అంశాలను నేను మీ ముందు ప్రస్తావించుతాను అని తెలుపగా, వ్యతిరేకులు హుజూర్ (అ)కు ఎవరో వ్రాస్తున్నారని, అందుకే వారు చదివి వినిపిస్తున్నారని ఆరోపణలు చేశారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఈ అంశంను గూర్చి తమ ఒక ఉపన్యాసంలో ఈ విధముగా తెలిపారు. ఆ కాలంలో జమిందార్ అనే ఒక పత్రిక ఉండేది. అదే విధముగా అహ్‌సాన్ అనే మరొక పత్రిక ఉండేది. ఈ వ్యతిరేక పత్రికలు పదే పదే ఇలా వ్రాసేవారు. హైదరాబాద్‌కు చెందిన మౌల్వీ చిరాఘ్ అలీ ఒక వ్యక్తి ఉన్నాడు. అతడే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు వ్యాసాలు వ్రాసి పంపిస్తున్నాడు. వాటినే వారు (అ) బరాహీనే అహ్మదియ్యలో ప్రచురిస్తున్నారు. ఎప్పటి వరకైతే ఆ మౌల్వీ నుండి వ్యాసాలు వచ్చేవో అప్పటి వరకు వారు అలైహిస్సలాం పుస్తకాలను రచించేవారు. కాని ఆ మౌల్వీ వ్యాసాలను పంపండం ఆపివేయగానే వీరు కూడ పుస్తకాలను రచించడం మానివేశారని ఆరోపణలు చేసేవారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా తెలిపారు: మౌల్వీ చిరాఘ్ అలీ గారికి ఏమైనదో అర్థం కావడం లేదు. అతడే వ్రాసి ఇస్తున్నాడని ప్రజలు అంటున్నారుకదా!. అతనికి ఏమైంది?. అతనికి మంచిది అనిపించిన వ్యాసాన్ని అతడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు వ్రాసి పంపిస్తున్నాడు, అటు ఇటుగా ఉండే సాధారణవ్యాసాలను తన పేరుతో ప్రచురించుకుంటున్నాడు. చివరికి మౌల్వీ చిరాఘ్ అలీ కూడ ఒక రచయితయే కదా!. బరాహీనే అహ్మదియ్యకు భిన్నముగా వారి పుస్తకాలను పెట్టి చూడండి. వారి కొన్ని పుస్తకాలు ఉన్నాయి కదా!. వాటిని బరాహీనే అహ్మదియ్యకు పోటిగా పెట్టి చూడండి. వాటిలో ఏమైన ఇంచుమించు పోలికలైనా ఉన్నాయా? తెలుస్తుంది. బరాహీనే అహ్మదియ్య ఎక్కడా? వారి రచనలు ఎక్కడా?. ఇతరులకు సాటి లేని అంశాలపై వ్యాసాలు వ్రాసి ఇవ్వడం, తన పేరుతో ప్రచురించే ప్రచరణలో ఆ స్థాయిలో వ్యాసాలు లేకపోవడంలోని ఆంతర్యం ఏమిటి?. ముందుగా అతనికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు వ్యాసాలు వ్రాసి పంపించవలసిన అవసరం ఏమున్నది?. ఒకవేళ పంపవలసి వచ్చినచో మంచి వ్యాసాలను తన వద్ద దాచుకొని సాధారణమైన వ్యాసాలనే పంపించవచ్చును కదా?. జౌఖ్‌ను గూర్చి కూడ ఇలాగే చెప్పుకునేవారు. జౌఖ్ అనే ఒక పెద్ద కవి గడిచి పోయాడు. అతడు జఫర్‌కు అనగా బహాదుర్ షా జఫర్‌కు పద్యాలు వ్రాసి ఇచ్చేవాడు అని చెప్పుకునేవారు. కాని నేడు దీవానే జౌఖ్ మరియు దీవానే జఫర్ రెండు మనకు అందుబాటులోనే ఉన్నాయి. వాటిని చూసినచో జౌఖ్ పద్యాలు ఉన్నంత స్పష్టముగా , అనర్గాళముగా జఫర్ పద్యాలు ఉండవని తెలిసిపోతుంది. దీని ద్వారా తెలియునదేమనగా ఒకవేళ జౌఖ్ జఫర్ ఏ పద్యాన్ని అయినా పంపినచో సాధారణ పధ్యాన్ని పంపించేవాడు కావచ్చును. విలువైన పధ్యాన్ని తాను ప్రచురించేవాడు కావచ్చును. నిజానికి చూసినచో జఫర్ ఒక చక్రవర్తి. కావున ఒకవేళ మౌల్వీ చిరాఘ్ అలీ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు వ్యాసాలను పంపుచున్నచో వివేకవంతమైన, ఉన్నతమైన వ్యాసాలను అతడు తన వద్ద ఉంచుకొని సాధారణమైన వ్యాసాలను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కోసం వ్రాసి పంపించాలి అని ఒక సాధారణ వివేక వంతుడు కూడ అర్థం చేసుకోగలడు. కాని నేటికి మౌల్వీ చిరాఘ్ అలీ గారి పుస్తకాలు కూడ అందుబాటులో ఉన్నాయి, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకాలు కూడ అందుబాటులోనే ఉన్నాయి. వాటిని ఒకదానికి మరొకటిని పోటిగా పెట్టి చూసినచో వాటిలో ఎలాంటి పోలికలు లేవని అర్థమవుతుంది. వారు అనగా మౌల్వీ చిరాఘ్ అలీ గారు తమ పుస్తకాలలో కేవలం బైబిల్ ఆధారాలనే సమకూర్చినారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మాత్రం 1300ల సంవత్సరాల కాలంలో ఏ ముసల్మానుడు ప్రవేశపెట్టని ఖుర్‌ఆన్ కరీం యొక్క వివేక వంతమైన అంశాలను పొందుపర్చారు. ఆ వివేక వంతమైన విజ్ఞానంలో వందల శాతం కాదు చివరికి వేయ్యి శాతం విజ్ఞానాన్ని కూడ వారి పుస్తకాలలో మనకు ఎక్కడ కనిపించదు. (ఫజాయిలుల్ ఖుర్‌ఆన్ (6), అన్వారుల్ ఉలూమ్ సంపుటి 14, పుట 350).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు వ్యతిరేకముగా అల్లరులు చేసే మౌల్వీలు, ఆ మౌల్వీలను గూర్చి, వారు చేసే అల్లరులను గూర్చి ప్రస్తావించుతూ మరొక చోట ఇలా తెలిపారు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాగ్దానం చేసిన సమయంలో హుజూర్ (అ) పరిస్థితి మరియు హుజూర్ (అ)ను విశ్వసించే వారి పరిస్థితులు చూడడానికి చాలా బలహీనముగా ఉండేవి.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: " నా జననం " హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం " వాగ్దానం చేయడానికి ముందే జరిగింది. నిజానికి నేను ప్రారంభ కాలంను చూడలేదు కాని ప్రారంభ కాలానికి సమీపంగా ఉన్న కాలాన్ని నేను చూశాను. " అనగా తెలివి తేటలు వచ్చిన తరువాత. " ఆ కాలంను కూడ బలహీన కాలంగానే చెప్పుకోవచ్చును." జమాఅత్ ది. " మౌల్వీలు రకరకాలుగా ప్రజలను రెచ్చగొట్టేవారు. సాధ్యమైన ప్రతి మార్గం ద్వారా దు:ఖాలకు గురి చేసేవారు, బాధించేవారు. "

(ఖుత్బాతే మహ్‌మూద్, సంపుటి 8, పుట 248)

అయినా కూడ ఎలాంటి అవరోదాన్ని సృష్టించలేక పోయారు. అల్లాహ్ తాలా పనులు పూర్తి గావించబడేవి.

మరల వ్యతిరేకుల విషయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఎలాంటి ప్రతిచర్యలను ప్రదర్శించారు అనే అంశంను గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం పదే పదే తెల్పుచుండగా నేను విన్నటువంటి విషయమేమనగా, ప్రజలు దూషించినప్పుడు ఆ ప్రజలు మమ్ము దూషించి ఎందుకు వారు తమ పరలోక జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు అని, ఒకవేళ వ్యతిరేకించనిచో ఎందుకు వ్యతిరేకించడం లేదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చలా బాధ పడేవారు. ఎందుకనగా వ్యతిరేకత లేనిచో జమాఅత్ త్వరగా అభివృద్ధి చెందదు. దూషించడం, వ్యతిరేకించడం వలన జమాఅత్ సందేశం వ్యాపిస్తుంది. మరల ఇలా తెలిపారు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: దూషించినప్పుడు కూడ మాకు ఆనందం కల్గుతుంది. కావున ఆరోపణలు చేసినప్పుడు లేదా దూషించినప్పుడు వాటిని పట్టించుకోకూడదు.

మరల పంజాబీ బాషలో ఒక సామేతను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: " ఊంట్ ఉడాందే ఈ లదే జాందే నే" అనగా ఒంటె ఎంత అరిచినా కూడ యజమాని దానిని చేతితో నిమురుతూ దానిపైనే సామాగ్రిని మోపుతుంటాడు. కావున ప్రజలు ఎంతగా అరిచినా కూడ మీరు సున్నితంగా మరియు ప్రేమగా వ్యవహరించండి అని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హితోపదేశం చేశారు.

(ఖుత్బాతే మహ్‌మూద్ సంపుటి 15, పుట 265)

అల్లాహ్ తాలా అనుగ్రహించుగాకా!. ఈ ప్రజలలో నుండే స్వీకరించువారు పుట్టుకొస్తారు. ఈ వ్యతిరేకతలను గూర్చి మరల వారు రజి ఒక చోట ఇలా తెలిపారు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం వాగ్దానం చేసినప్పుడు వారిని

కేవలం కొద్ది మంది మాత్రమే విశ్వసించారు. కాని తరువాత కాలంలో ఆథమ్‌తో హుజూర్ (అ) వాగ్వివాదం చేసినప్పుడు ప్రజలు ఒక సంకటంలో చిక్కుకున్నారు. హుజూర్ (అ) చేసిన భవిష్యవాణి బాహ్య పదరూపంలో పూర్తి కాలేదని ప్రజలు భావించసాగారు. ఆ తరువాత లేఖ్రాంతో కూడ వాగ్వివాదం చేశారు. ఆ సమయంలో వారి భవిష్యవాణితో ఎంతో వైభవంగా పూర్తి గావించబడింది. కాని హిందువులలో హుజూర్ (అ)పట్ల వ్యతిరేకత పెరిగింది. ఫలితముగా వారు చాలా తీవ్రముగా హుజూర్ (అ)ను వ్యతిరేకించారు. ఆ తరువాత మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ ఫత్వాల పరంపర కూడ ఆసన్నమైనది. ఆ సమయంలో కూడ జమాఅత్ ఒక సంకటంలో చిక్కుకున్నది. ఆ తరువాత డాక్టర్ అబ్దుల్ హకీం జమాఅత్‌ను వీడినప్పుడు జమాఅత్‌పై మరొక విపత్తు వచ్చిపడింది. మొత్తానికి అనేక సందర్భాలలో ఎంతగా వ్యతిరేకత ఎగిసిపడిందనగా చూపరులు ఇక ఈ జమాఅత్ అంతమైపోతుంది అని భావించసాగారు. కాని అల్లాహ్ తాలా విపత్తులన్నింటిని దూరం చేయు సామాగ్రిని ఏర్పాటు చేశాడు. ఫలితముగా ఆ విపత్తులు జమాఅత్‌ను అంతం చేయుటకు బదులుగా జమాఅత్ అభివృద్ధికి మరియు ప్రగతికి దోహదపడ్డాయి.

అదే విధముగా నేడు కూడ కొనసాగుతుంది. “ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: “ మీరు చూడండి” హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలంలో విపత్తు మొదలైంది. “ ఏ ఏ కోణాలలో జమాఅత్‌కు వ్యతిరేకంగా విపత్తులు ఉద్భవించాయి, గొడవలు తలెత్తాయి. అహ్మదియ్యత్ కనుమరుగు అవుతుందని ప్రజలు భావించసాగారు. కాని ప్రతిసారి జమాఅత్ అంతమయ్యే బదులు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ప్రగతి పథంలో దూసుకెళ్ళసాగింది.

(ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 33, పుట 298)

ఇది జమాఅత్ చరిత్ర. దైవ జమాఅత్‌ల చరిత్ర ఈ విధముగానే ఉంటుంది.

ఇలాంటి వ్యతిరేకతలు కూడ ఉంటాయి. నేడు కూడ ఇలాగే కొనసాగుచున్నాయి. అలాంటి వ్యతిరేకతలను ఎదుర్కొంటునే జమాఅత్ అభివృద్ధి చెందుతుంది. నేడు కూడ ఇన్షా అల్లాహ్ ఈ జమాఅత్ అభివృద్ధి చెందుతుంది. ఇక మీదట కూడ చెందును. వ్యతిరేకులు కూడ బలాన్ని ప్రదర్శిస్తారు. దాంబికులు కూడ బలాన్ని ప్రదర్శిస్తుంటారు. కాని అల్లాహ్ తాలా తన పనిని తానేపూర్తి చేసుకుంటూ పోతాడు. అతడు వాగ్దానం చేసిన విధముగానే అతడే పూర్తి చేయును. ఇన్షా అల్లాహ్.

వ్యతిరేకులను గూర్చి ఒక ఉపన్యాసంలో వారు రజి ఇలా తెల్పుచున్నారు: ఈ రకమైన వ్యతిరేకత ప్రజలలో ఉంటుంది. ఆ వ్యతిరేకతల వలనే వారు మన సందేశాలను వినుటకు సిద్ధముగా లేరు. వారి మనస్సులో కోపం పుట్టుకొస్తుంది. ఈ విషయమే మనకు మంచిది కాదు. కాని మరొక వ్యతిరేకత ఎలా ఉంటుంది అనగా, ఒకరు వ్యతిరేకుల మాటలను వింటారు, ఆ తరువాత పరిశోదనలు చేస్తారు. ఏది మంచిది? ఏది చెడ్డది అని చూస్తుంటారు. వాస్తవం ఏమిటో తెలుసుకుందాం అని చూస్తారు. ఆ తరువాత ఆశ్చర్యపోతారు. మాకు తెల్పిన విషయాలు అందుకు భిన్నముగా ఉన్నాయి అని అంటారు. అనగా వ్యతిరేకులు మాకు తప్పుడు సమాచారంను అందించారు అని అంటారు. వారు చెప్పేవి వేరుగా ఉన్నాయి. అహ్మదీయులు చెప్పేవి వేరుగా ఉన్నాయి అని గ్రహించి మార్గదర్శకం పొందుతారు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెల్పుతున్నారు. నాకు గుర్తున్న మరో విషయమేమనగా, నేను చిన్నతనంలో ఉండగా చూశాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మస్జిద్‌లో కూర్చునేవారు. సమావేశం నిర్వహించబడేది. ఒక వ్యక్తి రాంపూర్ నుండి వచ్చాడు. అతడు లక్నోకు లేదా దాని చుట్టు ప్రక్కల ప్రాంతానికి చెందినవారు. కాని రాంపూర్‌లోనే ఉంటున్నాడు. పొట్టిగా, బక్క పల్చగా ఉండేవారు. పైగా విద్యావంతుడు. కవి కూడ. ఉర్దూ సామేతల నిఘంటువు వ్రాయడానికి నవాబ్ గారు రాంపూర్‌లో నియమించారు. వారు వచ్చి సమావేశంలో కూర్చున్నారు. వారే స్వయముగా తమను గూర్చి ఆను రాంపూర్ నుండి వచ్చినట్లుగా, నవాబ్ గారి ఆస్థాన పండితుడిగా పరిచయం చేసుకున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారితో మీరు ఇక్కడి రావడానికి ఎవరు మిమ్ములను ప్రోత్సహించారు? అని అడిగారు. అందుకు వారు నేను బైఅత్ చేయడానికి వచ్చాను అని సమాధానం ఇచ్చారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఆ వ్యక్తితో అటు వైపు అనగా రాంపూర్ వైపు మా జమాఅత్ సభ్యులు చాలా తక్కువ సంఖ్యలో ఉన్నారు. అటు వైపు ప్రచారం కూడ ఎవరు చేయడం లేదు. అయినా కూడ మీరు ఇక్కడికి రావడానికి ఎవరు ప్రోత్సహించారు? అని అడిగారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా అన్నారు. ఆ పదాలు నేటికి నా చెవులలో మారుమ్రోగుతున్నాయి. నేటికి నేను ఆ సమాధానంను మర్చిపోలేక పోతున్నాను. ఆనాటికి నా వయస్సు కేవలం 16 సంవత్సరాలు మాత్రమే. అందుకు వారు నిర్మొహమాటంగా ఇలా అన్నారు: ఇక్కడికి రావడానికి మౌల్వీ సనా ఉల్లాహ్ అమృతసరి కారణం అని అన్నారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా అన్నారు. నేను నా వయస్సు దృష్ట్యా ఆ సమయంలో ఆ మాటను అర్థం చేసుకోలేక పోయాను. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ సమాధానం విని నవ్వుకున్నారు. ఆపై అతడు ఎలా కారకుడైనాడు? అని అడిగారు. అందుకు వారు మౌల్వీ సనా ఉల్లాహ్ గారి పుస్తకాలు నవాబ్ గారి ఆస్థానానికి వచ్చాయి. నవాబ్ గారు కూడ వాటిని చదివేవారు. నన్ను కూడ చదవమని ప్రోత్సహించేవారు. కావున అతడు పొందుపర్చిన ఆధారాలను నోట్ చేసి మిర్జా గారి పుస్తకాలలో వాటిని చూద్దాం అనే ఆలోచన నాకు వచ్చింది. అలా నేను అహ్మదియ్యత్‌కు వ్యతిరేకముగా చాలా బలమైన ఆధారాలను సేకరించ వచ్చునని భావించాను. కాని నేను ఆ ఆధారాలకు అనుగుణముగా ఉన్నటు వంటి పుటలను తీసి చదవడం ప్రారంభించగా, అందులోని వ్యాసాంశమే వేరుగా ఉన్నది. తద్వారా నాలో ఆసక్తి ఇంకా పెరిగింది. ఇంకా కొన్ని ముందు , వెనకాల పేజీలను చదివి చుద్దాం అనే ఆలోచనలు కలిగాయి. అలా నేను ఆ పుటలను చదివి చూడగా అప్పుడు అర్థమైన విషయమేమనగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవం, హుజూర్ (స) వైభవం, హుజూర్ (స) ప్రతిష్ఠలను గూర్చి మిర్జా గారు వ్రాసిన వ్యాఖ్యాలు ఈ మౌల్వీల మనస్సులో ఏ మాత్రం లేవని అర్థమైంది. మరల ఇలా అన్నారు. నాకు ఫార్సీ పట్ల కూడ చాలా ఆసక్తి ఉన్నది. దైవికముగా నాకు ఫార్సీలో ఉన్నటు వంటి దుర్రే సమీన్ లభించినది. దానిని నేను చదివి చూడగా నా మనస్సు పూర్తిగా స్పష్టతను గ్రహించింది. అందువలన నేను బైఅత్ చేసి వస్తాను అని వచ్చాను అని వివరించారు. కావున వ్యతిరేకతలు కొన్ని చోట్ల అలజడుల వాతవరణంను సృష్టించినా కూడ మరికొన్ని చోట్ల లాభాన్ని చేకూర్చుతుంది.

(చష్మయే హిదాయత్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 22, పుట 433-435)

కావున నేటి పరిస్థితులను దృష్టియందుంచుకొని మనం కూడ మన ప్రచార కార్యక్రమాలను వివేవకంతో నిర్వహించుకోవాలి.

ప్రవక్తలను వ్యతిరేకించనిచో ప్రవక్తలు ఆందోళన చెందుతారు. ఎందుకనగా వ్యతిరేకతయే ప్రగతికి మూలం. ఈ విషయాన్ని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: ఈ అంశాన్ని తెల్పుచూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఒకచోట ఇలా అన్నారు: ఒకానొక కాలంలో ఈజిప్ట్ సామ్రాజ్యం చాలా పేరుగాంచినది. ఆ సామ్రాజ్యపు చక్రవర్తి తన శక్తి, బలాబలాలను చూసి గర్వించే వాడు. అనగా ఫిర్ఔన్ కాలం. అలాంటి చక్రవర్తి ముందు హజ్రత్ మూసా అలైహిస్సలాంకు అంతగా ప్రాధాన్యత లేకుండెను. అయినా కూడ వారు ఆ చక్రవర్తి వద్దకు వెళ్ళినప్పుడు ఆ చక్రవర్తి వారిని భయపెట్టి, బెదిరించి చూశాడు. వారిని వారి జాతి ప్రజలను నాశనం చేస్తానని గట్టిగా నొక్కి చెప్పాడు. ఆ క్రమంలోనే ఒకవేళ నీవు ఈ ప్రచారంను ఆపనిచో నిన్ను, నీ జాతిని కూడ చంపివేస్తాను అని అన్నాడు. కాని హజ్రత్ మూసా అలైహిస్సలాం ప్రచారం నుండి తప్పుకోలేదు. పైగా దైవం నాకు ఇచ్చినటు వంటి సందేశాన్ని నేను తప్పకుండా ప్రజలకు చేరవేస్తాను అని సమాధానం ఇచ్చారు. ఈ విషయంలో ప్రపంచపు ఏ శక్తి కూడ నన్ను అడ్డుకోలేదు అని అన్నారు. హజ్రత్ ఈసా అలైహిస్సలాం పరిస్థితి కూడ ఇలాగే ఉండేది. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పరిస్థితి కూడ ఇలాగే ఉండేది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: నేటి కాలంలో మన పరిస్థితి అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పరిస్థితి కూడ అలాగే ఉన్నది. జాతి ప్రజలందరు హుజూర్ (అ)ను వ్యతిరేకించేవారు, ప్రభుత్వం కూడ ఒక విధముగా వ్యతిరేకించ సాగింది. కాని చివరి వరకు పరిస్థితులు అలాగే ఉండలేదు. మొత్తానికి వివిధ జాతుల వారు వారిని వ్యతిరేకించేవారు. అన్ని మతాల పండితులు కూడ వారిని వ్యతిరేకించారు. మౌల్వీలు కూడ వారిని వ్యతిరేకించారు. ఆస్థానాధీశులు కూడ వారిని వ్యతిరేకించారు. సాధారణ ప్రజానీకం కూడ వ్యతిరేకించారు. సంపన్నులు, ఉన్నత వర్గాలకు చెందిన వారు వారి శత్రువులైనారు. మొత్తానికి నలువైపుల నుండి వారిని వ్యతిరేకుల తూఫాన్ చుట్టు ముట్టింది. ప్రజలు వారికి చాలా నచ్చజెప్పడానికి చూశారు.

కొందరు మిత్రువులుగా వచ్చి మీరు మీ ప్రకటనలను కొద్ది మేరకు తగ్గించుకోండి అని సలహాలు ఇచ్చేవారు. మరి కొందరు ఒకవేళ మీరు ఫలాన ఫలాన విషయాలను వదిలివేసినచో ప్రజలు మీ జమాఅత్‌లో చేరుటకు సిద్ధమైపోతారు అని తెలిపారు. కాని వారు (అ) ఎవరి మాటను పట్టించుకోలేదు. పదే పదే వారు తమ ప్రకటనలను వినిపించేవారు. అందుకు ప్రజలు వ్యతిరేకతను చూపేవారు.

కొట్టేవారు, హత్యలు చేసేవారు. ఇన్ని రకాలుగా హించినప్పటికి వారు బహిరంగముగా ఎలాంటి ప్రపంచ ముతో పోరాడినారనగా వారితో పోరాడుటకు బహిరంగముగా ఎలాంటి సామాగ్రి పరమైన శక్తి సామార్థ్యములు వారికి లేకుండెను. అయినా కూడ వారు (అ) ఆ పోరాటాన్ని కొనసాగించారు. పైగా నాకు గుర్తున్న మరొక విషయమేమనగా కొన్ని పదుల సంఖ్యలో నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారితో విన్నాను. ప్రవక్త ఉదాహరణ ప్రజలు ఊహించినట్లుగానే ఉంటుంది. ఒకానొక గ్రామంలో ఒక పిచ్చి మహిళ ఉండేది. ఆమే బయటికి రాగానే పిల్లలు ఆమె చుట్టూ గుమికూడి ఆమేను ఏడ్పించేవారు. ఆమెతో పరిహాసం ఆడేవారు. ఆమెను పదే పదే ఆట పట్టించేవారు. ఆమే కూడ ఆ పిల్లలను ఎదురించుటకు వారిని దూషించేది. వారిని శపించేది. చివరికి ఒక రోజు గ్రామ ప్రజలందరు ఒక నిర్ణయానికి వచ్చారు. ఈ మహిళ చాలా మూర్ఖురాలు. మన పిల్లలు ఆమేను ఏడ్పిస్తున్నారు. ఆటపట్టిస్తున్నారు. ఆమేను బాధిస్తున్నారు. కావున ఆమే శపిస్తున్నది. కావున ఆమే శాపనార్థాలు ఏదైన చెడును తలపెట్టవచ్చును. కావున మనం మన పిల్లలను మన ఇళ్ళలోనే అడ్డుకుందాము. తద్వారా వారు ఆమేను ఏడ్పించలేరు. ఆమే కూడ శపించలేదు. ఈ క్రమంలోనే వారు రేపటి నుండి పిల్లలను తమ ఇళ్ళలోనే ఉంచి బయట తాళం వేద్దాం, వారిని బయటికి వెళ్ళనీయకూడదు అని నిర్ణయించున్నారు. ఈ నిర్ణయం మేరకే రెండవ రోజు ప్రతి ఒక్కరు తమ పిల్లలకు మీరు బయటికి వెళ్ళకూడదు అని నచ్చ జెప్పుకున్నారు. ఆపై ముందు జాగ్రత కోసం వారు తమ తలపులకు గొలుసులు కూడ కట్టుకున్నారు. ఉదయం కాగానే అలవాటు ప్రకారం ఆ మహిళ ఇంట్లో నుండి బయటికి వచ్చి, వీధిలో తిరగడం ప్రారంభించినది. ఒకప్పుడు ఒక వీధిలోకి వెళ్ళేది, మరొకప్పుడు మరొక వీధిలోకి వెళ్ళేది. అయినా కూడ ఆమేకు ఎక్కడ కూడ ఒక్క పిల్లవాడు కనిపించేవాడు కాదు. అంతకు ముందు ఆమే బయటికి రాగానే ఒకరు ఆమే చీర అంచును పట్టుకొని లాక్కునేవారు, మరొకరు ఆమేను చీమ కుట్టినట్లుగా గోళ్ళతో కుట్టేవారు. కొందరు ఆమెను నెట్టి వేసేవారు. కొందరు ఆమే చెతులను పట్టుకునేవారు. కొందరు ఆమేతో పరిహసించేవారు. కాని ఈ రోజు ఆమేకు ఎవ్వరు కూడ కనిపించడం లేదు. మధ్యాహ్నం వరకు ఆమే ఎదరు చూసింది. అయినా కూడ ఎవరు కనిపించక పోవడంతో ఆమే ప్రతి దుకాణం వద్దకు వెళ్ళి ఈ రోజు మీ ఇళ్ళు కూలిపోయిందా? మీ పిల్లవాడు చనిపోయాడా? చివరికి ఏమైంది?. నీ కొడుకు కనిపించడం లేదు ఎందుకు? అని అడిగేది. కొంత సమయం వరకు ఆమే ప్రతి దుకాణం ముందుకు వెళ్ళి ఇలా అడగడంతో ప్రజలు శాపనార్థాలు ఈ విధముగా కూడ పెడుతుంది. ఈ విధముగా కూడ దూషిస్తున్నది. ఇప్పుడు కూడ తిట్టుతున్నది. పిల్లలు ఆమేను ఏడ్పించినప్పుడు కూడ తిట్టేది. కావున మన పిల్లలను ఎందుకు బంధించాలి? . వారిని వదిలి వేద్దాం అని అనుకున్నారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ కథనాన్ని వినిపించి ఇలా అన్నారు. ప్రవక్తల పరిస్థితులు కూడ ఒక విధముగా ఇలాగే ఉంటాయి. ప్రపంచీకులు వారిని ఏడ్పిస్తారు, బాధిస్తుంటారు. వారిపై దౌర్జన్యం చేస్తారు. ఎంతగా దౌర్జన్యం చేస్తారనగా వారు జీవితాన్ని గడపడం కూడ కష్టతరం అవుతుంది. ఒక వర్గం వారిలో ప్రజలు దౌర్జన్యముగా వ్యవహరిస్తున్నారనే ఆలోచనలు కూడ కల్గుతాయి. ఇలా వారితో వ్యవహరించకూడదని కూడ వారు భావిస్తుంటారు. వారు కూడ అనగా ప్రవక్తలు కూడ ప్రపంచాన్ని వదిలిపెట్టలేరు. ప్రపంచీకులు వారి మాటను విననప్పుడు వారే స్వయముగా ప్రపంచీకులను మేల్కొపుతారు. వారికి సందేశాన్ని వినిపిస్తుంటారు. కొన్ని విషయాలను తెల్పుతుంటారు. ప్రచారం వైపు వారు ప్రత్యేక శ్రద్ధను చూపుతుంటారు. తద్వారా ప్రపంచీకులు వారి వైపు మళ్ళుతూ వారి మాటలను వినాలని వారు భావిస్తుంటారు.

(ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 24, పుట 272-274)

మరల ప్రవక్తలు ఎందుకు కఠినమగా వ్యవహరిస్తారు? అనే ఆశంను గూర్చి ఈ విధముగా గలదు.

ఈ ఆంశంను గూర్చి కూడ వారు రజి ఇలా తెలిపారు. ప్రవక్తలు తమ ప్రయోజనాల కోసం కఠినముగా వ్యవహరించరు. వారు కేవలం అల్లాహ్ తాలా స్థాయిని, నిలబెట్టడం కోసం కొన్ని సార్లు వారు కఠినముగా వ్యవహరిస్తుంటారు. ఇందు కోసం వారు పౌరుషాన్ని కూడ చూపుతుంటారు. వారి స్వభావ రీత్య వారిలో పూర్తిగా వినయం ఉంటుంది. ఈ ఆంశంను గూర్చి " హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక కథనాన్ని ఇలా తెలిపారు: ఒకసారి లాహొర్‌కు చెందిన ఒక వీధిలో ఒక వ్యక్తి హుజూర్ (అ)ను నెట్టివేశాడు. అందుకు హుజూర్ (అ) క్రిందపడి పోయారు. అప్పుడు అనుచరులకు పట్టరాని కోపం వచ్చింది. అతనిని హత్య చేయాలని చూడ సాగారు. కాని హుజూర్ (అ) వారితో ఇలా అన్నారు అతడు ఉద్వేగానికి గురై, సత్యాన్ని గుర్తించుటలో అలా చేశాడు. " ఈ వ్యక్తి మౌల్వీల మాటలు విని అలాగే వ్యవరించసాగాడు కదా!. అనగా మిర్జా గారు అసత్యవంతుడు, కావున నేను వారితో ప్రతీకారం తీర్చుకుంటాను అని అనుకోసాగాడు. అతడు సత్యం కారణంగా అలా అన్నాడు. " అతనిని ఏమి అనకూడదు. ప్రవక్తలు తమ స్వప్రయోజనాల కోసం మాట్లాడరు. కేవలం అల్లాహ్ తాలా యొక్క వైభవాన్ని పున ప్రతిష్టించడం కోసం అలా చేస్తారు.

అంతేగాని అల్లాహ్ తాలా ప్రవక్త కూడ అలాగే చేస్తున్నారు అనే ఆలోచనలు రావు." అనగా వారు కఠినముగా వ్యవహరించినప్పుడు " వారిలో మరియు సాధారణ ప్రజానికంలో వ్యత్యాసం ఉంటుంది. వారు కేవలం దేవుని కోసం చేస్తుంటారు. కాని సాధారణ ప్రజానీకం తమ అవసరాల కోసం చేస్తుంటారు. కావున ఏ వ్యక్తికి అయినా ఇలాంటి భావన ఏర్పడినచో " మరల హుజూర్ (అ) ఇలా హితోపదేశం తెల్పుచూ ఇలా అన్నారు. " నేను నిజానికి కూడ చాలా బలహీనంగానే ఉన్నాను అని భావించుకొను వ్యక్తి నిజ జీవితంలో కూడ ఎన్నడు మార్గభ్రష్టులు కాలేరు. " వారు తమ తప్పులను దూరం చేసుకోవడం కోసం చూస్తున్నారు. పైగా ఇందుకు అల్లాహ్ తాలా నుండి సహాయ సహకారములు యాచిస్తుంటారు." నేను సత్యవంతుడినే అని వ్యక్తి భావించినప్పుడే ఆ వ్యక్తి మార్గభ్రష్టుడవుతాడు. " అలా అతనిలో గర్వం కూడ పుట్టుకొస్తుంది.

కావున మనం ప్రవక్తల జీవితాన్ని ఆదర్శంగా తీసుకొవాలి. ఎల్లప్పుడు వినయ విధేయతలను ప్రదర్శిస్తుండాలి. ఇవియే మానవున్ని పాపాల నుండి కాపాడుతాయి.

ఈ ఆంశంను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక ఆధారం గలదు. " హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హజ్రత్ ముఆవియా రజి నమాజ్ ఘటనను గూర్చి తెల్పుచూ ఇలా అన్నారు. వారి ఫజర్ నమాజ్ ఒకసారి ఖజా అయినది. కాని వారు ఆ పొరపాటు వలన క్రిందపడిపోలేదు, పైగా ప్రగతిని సాధించారు. " షైతాన్ వారిని వశపర్చుకోలేదు. అల్లాహ్ సామీప్యంను పొందుటకు ప్రయత్నించారు" కావున తప్పు జరిగిన భావన కల్గినచో అతడు పాపము నుండి తనను తాను కాపాడుకుంటాడు. పాపపు భావన లేనిచో మానవుడు పాపపు కూపంలో కూరుకపోతాడు. కావున ఒక విశ్వాసి ఎల్లప్పుడు ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ ను శ్రద్ధతో పఠించాలి. అర్థం చేసుకోవాలి. ఎందుకనగా అతడు ఆపద నుండి పూర్తిగా రక్షించబడలేదు. దేవుని పిలుపుతో మమేకమై పిలువబడినప్పుడు అతడు సురక్షితముగా ఉండగలడు. కావున మానవుడు తన మానసిక బలహీనతల ను గూర్చి తెల్సుకోవాలి. అలాంటి వారి కోసవే ఆధ్యాత్మిక దారులు తెరుచుకోబడుతాయి." తనను తాను పరిశీలించుకున్నవారికే " కాని ఎవరైతే అలా చేయరో వారి కోసం ఆధ్యాత్మిక దారులు మూయబడుతాయి. అలాంటి మానవుడు మార్గభ్రష్టులవుతారు.

(ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 18, పుట 141-142)

మరొక చోట వారురజి ఇలా తెలిపారు: " ఎలాంటి ధార్మిక ప్రయత్నం లేదా ప్రాపంచిక ప్రయత్నం లేకుండానే మానవుడు ఎలాంటి గౌరవాన్ని పొందలేడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు: మా కాలంలో అన్ని రకాల గౌరవాలను అల్లాహ్ తాలా కేవలం మా కొరకే ప్రత్యేకించాడు. కావున ఇప్పుడు గౌరవం పొందేవారు మా శిష్యులై ఉంటారు లేదా మా వ్యతిరేకులై ఉంటారు"

గౌరవాన్ని పొందేవారిని చూసినచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించువారు గౌరవాన్ని పొందుతారు. లేదా వారిని వ్యతిరేకించు వారు గౌరవాన్ని పొందుతారు. ధార్మిక పరంగా తనను తాను వ్యతిరేకిగా భావించుకొను వారు. " మరల ఇలా తెలిపారు:" హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. " మౌల్వీ సనా ఉల్లాహ్ గారిని చూడండి, వారు గొప్ప ధార్మిక పండితుడు కాదు. అలాంటి వేలాది మంది మౌల్వీలు పంజాబ్ మరియు హిందుస్తాన్‌లో ఉన్నారు. కాని వారికి గౌరవం లభించినచో కేవలం మన జమాఅత్ ను వ్యతిరేకించడం వలనే, వారు ఈ విషయాన్ని అంగీకరించినను, అంగీకరించక పోయినను వాస్తవం ఏమిటనగా మనలను బలపర్చువారికి లేదా మనలను వ్యతిరేకించువారికే గౌరవం గలదు. కావున నిజమైన కేంద్రబింధువు మన జమాఅత్‌యే. ఒకవేళ వ్యతిరేకులు కూడ గౌరవాన్ని పొందుచున్నచో అది కేవలం మనం వలనే" వారికి లభిస్తుంది.

(తఫ్సీరే కబీర్, సంపుటి 8, పుట 614)

దీనినే మనం నేడు చూస్తున్నాము. ఒకవేళ మౌల్వీలు రోట్టెలను

సమకూర్చుకుంటున్నచో లేదా వారికి కుర్చీ లభించినచో అందుకు కారణం అహ్మదియ్యత్‌ను వ్యతిరేకించడమే. నేడు రాజకీయ నాయకులు కూడ కొన్ని దేశాలలో ప్రత్యేకించి పాకిస్తాన్‌లోఅహ్మద్యిత్‌ను వ్యతిరేకించడం వలనే తమ రాజకీయ జీవితాన్ని మెరిపించుకుంటున్నారు. తమ కుర్చీని కాపాడుకుంటున్నారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై జరిగిన కుట్రలను గూర్చి ప్రస్తావించుతూ ఇలా అన్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు వ్యతిరేకముగా ప్రజలు ఒక కుట్రకు తెరతీశారు. హత్యానేరంను మోపారు. కాని అల్లాహ్ తాలా ఎల్లప్పుడు వ్యతిరేకుల లక్ష్యాలను అసఫలీకృతమే చేస్తాడు. అదే విధముగా హత్యానేరం విషయంలో కూడ మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ హజ్రత్ హసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు వ్యతిరేకముగా కోర్టులో సాక్ష్యం ఇవ్వడానికి చేరుకున్నాడు. అంతేగాకా హజ్రత్ మిర్జా గారికి ఖేడీలు వేయకపోయినా కూడ చివరికి నవూజ్ బిల్లాహ్ దీన స్థితిలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కోర్టులో నిలబడి ఉంటారు అని ఊహించుకొని వచ్చాడు. అయినా కూడ కేసు పరిశీలనలో ఉన్నటు వంటి ఆంగ్లేయ డిప్టి కమీష్నర్ గారు కూడ మన జమాఅత్ పట్ల వ్యతిరేక భావనలను కల్గి యున్నాడు. అతడు జిల్లాలో నియమితుడు అయినా రోజే ఇలా అన్నాడు. మా ఏసు క్రీస్తును అవమానించిన మరియు మృతి చెందినాడు అని, ఒకవేళ నేటికి ప్రాణాలతో ఉన్నతో వారికి ఎందుకు శిక్ష పడడం లేదు? అని వాదించు వ్యక్తిని నేను శిక్షిస్తాను అని అన్నాడు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి ముందుకు వచ్చినప్పుడు అల్లాహ్ తాలా ఎంతోగొప్ప మహత్యాన్ని చూపించాడనగా, హుజూర్ (అ) ముఖమును చూడడంతోనే అతనిలోని అసూయ దదూరమైపోయింది. అంతేగాకా అతడు తన వైపు నుండిఆ హజ్రత్మసీహ్ మౌ వూద్ అలైహిస్సలాంకు కూర్చొవడానికి కుర్చీని ఇచ్చాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అఖలైహిస్సలాం దానిపై కూర్చున్నారు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అవమానిస్తున్నుడు చూడాలనే ఉద్దేశంతో వచ్చిన మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ హుజర్ (అ) కుర్చీపై కూర్చొని ఉండడాన్ని చూసి ఏ మాత్రం భరించలేక పోయాడు. అతడు కెప్టన్ డెగ్లస్ డిప్టి కమీష్నర్ గారిని చూస్తూ నాకు కూడ కుర్చీని ఇప్పించండి అని అడిగాడు. అందుకు కారణం మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ ఇలా భావించసాగాడు. అనగా దోషికే కుర్చీని ఇచ్చినప్పుడు సాక్షికి ఎందుకు కుర్చీ ఇవ్వరు అని ఆలోచించాడు. కాని కెప్టన్ డగ్లస్‌కు ఆ మాట వినగానే కోపం వచ్చింది. అతడు కోపంతోనే నీకు కుర్చీ ఇవ్వడం కుదురదు అని అన్నాడు. అంఉకు మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ నా తండ్రికి లార్డ్ గారి ఆస్థానంలో కుర్చీ ఇవ్వబడేది. కావున నాకు కూడ కుర్చీని ఇవ్వండి, నేను అహ్లే హదీస్ అడ్వకేట్‌ను, నాకు కుర్చీ దక్కడం నా హక్కు అని అన్నాడు. అప్పుడు కెప్టన్ డగ్లస్ అతనితో నోటికి వచ్చినట్లు మాట్లాడకుము, ముందు వెనుకకు జరిగి, సరిగా నిలబడుము అని ఆదేశించాడు. ఇప్పుడు అతడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవమానంను చూడడానికి బదులుగా అల్లాహ్ తాలాయే అతనిని కించపరిచాడు. ఇది కోర్టులో జరిగిన ఘటన. ఆ తరువాత మౌల్వీ గారు బయటికి వచ్చినప్పుడు తనకు కోర్టులో కుర్చీ లభించిందని తెల్పుటకు బయట ఉన్నటు వంటి ప్రాంగణంలో ఉన్నటు వంటి ఒక కుర్చీలో కూర్చొన్నాడు. యజమాని ఆదేశించినట్లు గానే సేవకులు కూడ చేస్తారు కావున బంట్రోతు మౌల్వీ గారికి కోర్టులో కుర్చీ లభించని దృశ్యాన్ని చూసినందున బయట ప్రాంగణంలో ఉన్నటు వంటి కుర్చీలో కూర్చునందుకు ఒకవేళ యజమాని చూసినచో తనను ఎక్కడ తిట్టుతాడో అనే ఉద్ధేశంతో అతడు పరుగెత్తుకుంటూ వచ్చి మీకు ఇక్కడ కూర్చునే అధికారంలేదు కావున మీరు నిలబడండి అని అన్నాడు. అలా బయట ఉన్నటు వంటి ప్రజలు కూడ మౌల్వీ గారికి కోర్టులో ఎంత గౌరవం దక్కినదో చూశారు. అందుకు మౌల్వీ గారు కోపంతో రగిలిపోతూ ముందుకు కదిలాడు. ఎవరో ఒకరు నేలపై దుప్పటి పర్చడం వలన దానిపై కూర్చున్నాడు. కాని దైవికముగా ఆ దుప్పటి గల వ్యక్తి కూడ వచ్చి నా దుప్పటి మీద కూర్చోవద్దు, నీవు ఈ దుప్పటిపై కూర్చోడం వలన ఇది మలినమై పోతుంది. ఎందుకనగా నీవు ఒక ముసల్మానుడవై మరొక ముసల్మానుడికి వ్యతిరేకముగా క్రైస్తవుల తరుపున సాక్ష్యం ఇవ్వడానికి వచ్చావు అని అన్నాడు. కావున గుర్తుంచుకొనుము. అల్లాహ్ తాలా వైపు నుండి సహాయ సహకారములు అందడం ప్రారంభమైనచో ఏ వ్యక్తి కూడ వాటిని అడ్డుకోలేడు.

పోలీస్ అధికారులు, రాజకీయ నాయకులు గొప్ప గొప్ప వ్యక్తుల జీవితాలకే ఎలాంటి భరోసా లేదు. ఒక క్షణంలోనే అల్లాహ్ తాలా శత్రువులను నాశనం చేయగలడు. కావున అల్లాహ్ తాలా సన్నిధిలో మోకరిల్లుము. అతనితో దుఆలు చేయుము. హాఁ విశ్వాసులకు సమస్యలు ఎదురవుతాయి. కాని వాటిని సహనంతో ఎదుర్కొనుచూ, దుఆలు చేసినచో అల్లాహ్ తాలా తప్పకుండా వాటి నుండి విముక్తిని కల్గిస్తాడు.

(ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 15,. పుట184-186)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మరియు క్రైస్తవుల మధ్యలో ఒక వాగ్వివాదం జరిగింది. దాని ఫలితాన్ని కూడ వివరించడం జరిగింది. దానిని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పుస్తకం జంగే ముఖద్దస్‌లో పొందుపర్చడం జరిగింది. ఆ వాగ్వివాదంను గూర్చి వివరిస్తూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఒకచోట జుమా ప్రసంగంను ఇస్తూ హజ్రత్ ఖలీఫతుల్ అవ్వల్ ఆధారముగా ఇలా తెలిపారు: హజ్రత్ ఖలీఫతుల్ అవ్వల్ ఇలా తెలిపారు: ఆథమ్‌తో జరిగిన వాగ్వివాదంలో మేము చూసిన దృశ్యం విషయంలో ముందుగా మా తెలివి తేటలు తెల్లబడిపోయాయి. మా విశ్వాసం కూడ ఆకాశాన్ని అంటుకున్నది. హజ్రత్ ఖలీఫతుల్ అవ్వల్ రజి ఇలా తెలిపారు. క్రైస్తవులు వాగ్వివాదంతో అలసిపోయి, వారి ఏ ఎత్తు పని చేయడం లేదని గ్రహించి ముసల్మానులలో కొందరిని తమతో కలుపుకొని నవ్వుల పాలు చేయడం కోసం ఒక దుశ్చర్యకు పాల్పడ్డారు. ఆ క్రమంలోనే కొందరు అంధులను, కొందరు చెవిటి వారిని, కొందరు కుంటి వారిని తీసుకవచ్చారు. వారిని ఆ నాటి వాగ్వివాదం కంటే ముందే ప్రక్కన ఉన్నటు వంటి ఒక చోట కూర్చోబెట్టారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రావడం తోనే వెంటనే వారు ఆంధులను, చెవిటి వారిని, కుంటి వారిని హుజూర్ (అ) ముందుం ప్రవేశపెట్టారు. ఆపై ఇలా అన్నారు. మాటలతో తగాద పరిష్కారం కాదు. మీరు తమను తాము మసీహ్ నాసిరికి ప్రతిరూపంగా ప్రకటించుకుంటున్నారు కదా! మసీహ్ నాసిరి అంధులకు చూపును ప్రసాదించేవాడు, చెవిటి వారికి వినికిడిని ప్రసాదించేవాడు, కుంటి వారికి మొండి వారికి కాళ్ళు, చేతులను ప్రసాదించేవాడు. మసీహ్ నాసిరి ఈ పనులు చేసేవాడు. మేము నిన్ను ఇబ్బందుల నుండి కాపాడడం కోసం ఇక్కడే కొందరు అంధులను, చెవిటి మూగ మరియు కాళ్ళు చేతులు లేనివారిని ఏకం చేశాము. ఒకవేళ మీరు నిజానికి మసీహ్ ప్రతిరూపమే అయినచో వారిని సరి చేసి చూపండి అని అన్నారు. ఖలీఫా అవ్వల్ మరల ఇలా తెలిపారు: మేము కూడ అక్కడే కూర్చొని ఉన్నాము. వారి మాటలు వినగానే మాకు సృహలేకుండా పోయింది. ఇప్పుడు ఏమి అవుతుందో అని ఆలోచించసాగాము. అనగా వాస్తవానికి మసీహ్ నాసిరి వైపు చూపునది ఏమియు లేదు. అయినా కూడ మాకు సృహలేకుండా పోయింది. ఈ రోజు వారికి నవ్వడం, ఏడ్పించు అవకాశం చిక్కుతుందని భయపడ్డాము. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ముఖమును మేము చూస్తునే ఉన్నాము. వారి ముఖములో అయిష్టత గాని , ఆందోళన గాని ఎలాంటి ఆనావాళ్ళు కనిపించడం లేదు. వారు తమ మాటలను పూర్తి చేయగానే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా అన్నారు. చూడండి ఫాద్రీలు గారు! నేను ఏ మసీహ్ యొక్క ప్రతిరూపాన్ని అని ప్రకటించానో ఆ మసీహ్ ఇస్లామీయా బోధనలకు అనుగుణమైన మసీహ్. వారు ఇలాంటి అంధులను, చెవిటి వారిని, కుంటి వారిని బాగుచేసేవారు కాదు. కాని మీ సిద్ధాంతం ప్రకారం మసీహ్ బాహ్యా పరమైన ఆంధులను, చెవిటి వారిని, కుంటి వారిని బాగుచేసేవాడు. ఇకపోతే మీ గ్రంథాలలో వ్రాయబడి ఉన్న ఆంశమేమనగా, ఒకవేళ మీలో ఒక ఆవగింజ అంత విశ్వాసం ఉన్నా కూడ మీరు పర్వతాలను ఇక్కడి నుండి అక్కడి వెళ్ళమని ఆదేశించినచో అవి వెళ్ళిపోవును. ఒకవేళ మీరు అనారోగ్యులపై చేతిని పెట్టినచో వారికి స్వస్థత లభించును. కావున ఈ ప్రశ్న నాకు చెందినది కాదు. నేను కేవలం నా ప్రియతమ నాయకుడు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం చూపించిన మహత్యములను నేను చూపించెదను. మీరు అలాంటి మహత్యములను కోరినచో నేను తప్పకుండా చూపిస్తాను. ఇకపోతే ఇలాంటి మహత్యములను గూర్చి మీ గ్రంథాలలో పేర్కొబడింది. కావున ఒక ఆవగింజ అంత విశ్వాసం ఉన్నటు వంటి ప్రతి క్రైస్తవుడు హజ్రత్ మసీహ్ నాసిరి చూపించినట్లుగా మహత్యములను చూపించగలడు. కావున మీరు ఇంకో మంచి పని చేశారు. నిజంగా మమ్ములను ఇబ్బందులను నుండి కాపాడినారు. అంధులను, చెవిటి వారిని, కుంటి వారిని మీరే తీసుకువచ్చారు. ఈ అంధులు, చెవిటి వారు, కుంటివారు మీ ముందు ఉన్నారు. ఒకవేళ మీలో ఆవగింజ అంత విశ్వాసం ఉన్నచో మీరు వారిని మంచివారిని చేసి చూపండి అని అన్నారు. హజ్రత్ ఖలీఫ అవ్వల్ రజి ఇలా అన్నారు. ఆ సమాధానం వినగానే ఫాద్రీలు ఎంతగా ఆశ్చర్యపోయారనగా పెద్ద పెద్ద ఫాద్రీలు కూడ ఆ అంధులను, కుంటివారిని, చెవిటి వారిని లాక్కొని దూరం చేసి అక్కడి నుండి సాగనంపారు. ఈ విధముగా అల్లాహ్ తాలా తన సన్నిహితులకు అన్ని సందర్భాలలో గౌరవాన్ని చేకూర్చుతాడు. వారికి ఎలాంటి సమాధానాలు నచ్చజెప్పుతాడనగా వాటిని విన్నచో శత్రువులు

కూడ కన్నులు గ్రుడ్లు వ్రేలాడేస్తారు.

(ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 23, పుట 88-89)

హజ్రత్‌మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని సియాల్కోట్‌లో వ్యతిరేకించు ఒక ఘటనను గూర్చి ఇలా పేర్కొనడం జరిగింది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒకసారి సియల్కోట్‌కు వెళ్ళారు. అక్కడి మౌల్వీలు ఎవరైతే హుజూర్ (అ) లెక్చర్ వినడానికి వెళ్ళుతారో వారి వివాహం బంధం తెగిపోతుంది అని ఫత్వాలు జారి చేశారు. కాని హజ్రత్ మిర్జా గారి ఆకర్షణ వలన ప్రజలు ఆయా ఫత్వాలను ఏ మాత్రం పట్టించుకోలేదు. అందుకు మౌల్వీలు ప్రజలను అడ్డుకోవడానికి వీధులలో కాపాల దారులను నియమించారు. అడ్డుకున్నా ఆగనివారిని కొట్టడానికి వీధులలో రాళ్ళను కుప్పపోసుకున్నారు. అంతేగాక సమావేశం నుండి కూడ ప్రజలు హుజూర్ (అ) ప్రసంగాన్ని వినకూడదని ఒక్కొక్కరిని పట్టుకొని తీసుకవెళ్ళేవారు. మరల ఇలా తెలిపారు. బిటి గారు అనే ఒక వ్యక్తి ఉండేవారు. ఆ కాలంలో వారు సియల్కోట్ సిటి ఇన్స్‌పెక్టర్‌గా ఉండేవారు. ఆ తరువాత సుప్రిండెంటెండ్ పోలీస్‌గా కూడ పదోన్నతిని పొందారు. ఇప్పుడు వారు ఏ పదవిలో ఉన్నారో తెలియదు. ఈ విషయం తెల్పునట్టి సమయంలో. ఆ బీటి గారు నిర్వాహణ ఏర్పాట్లను చూసేవారు. హజ్రత్ గారి ప్రసంగాలను గతంలో వారు కూడ విన్నారు. కావున వారు ఆశ్చర్యపోయేవారు. ఈ ఉపన్యాసాలలో ఆర్యులపై, క్రైస్తవులపై దాడులు చేసేవారు, మిర్జా గారు చేసిన ప్రసంగాలు ఒకవేళ మౌల్వీల అభిప్రాయానికి విరుద్ధముగా ఉన్నా కూడ వాటి ద్వారా ఇస్లాం వైభవం పెరుగుతుందే గాని ఏ మాత్రం తగ్గదు. వీరు క్రైస్తవులకు వ్యతిరేకముగా మాట్లాడుచున్నారు. ఒకవేళ మిర్జా గారు చేస్తున్న ఉపన్యాసాలు సత్యంపై ఆధారపడి ఉన్నచో వాటి ద్వారా ఇస్లాం యొక్క సత్యతయే నిరూపిత మవుతుంది.ఒకవేళ వారు తెల్పు విషయాలు నిజమైనవే అయినచో వాటి ద్వారా ఇస్లాం సత్యమైనది నిరూపిత మవుతుంది. అలాంటప్పుడు ముసల్మానులకు అల్లరులు సృష్టించవలసిన అవసరం ఏమున్నది? అని ఆలోచించేవారు. వాస్తవానికి వారు ప్రభుత్వ అధికారి. వారు సమావేశంలో నిలబడి ఉన్నారు. క్రైస్తవుల దేవుడు చనిపోయాడని వారు తెల్పుచున్నారని ముసల్మానులు ఫిర్యాదు చేశారు. అందుకు వారు ముసల్మానులను ఉద్దేశించి ఈ విషయంపై మీకు ఎందుకు కోపం వస్తుంది?. క్రైస్తవుల దేవుడు చనిపోయాడని వారు (అ) తెల్పుచున్నారు కదా!. ఇందు మంచి విషయమే కదా! మరి మీకు ఎందుకు కోపం వస్తుంది? అని అడిగారు.

మొత్తానికి వారు మనతో వ్యవహరించిన విధానం అనగా వ్యతిరేకించే విధానం, మరియు వారి నడవడికను చూసినచో స్పష్టముగా తెలియునదేమనగా వారిలో నుండి అనగా ముసల్మానులలో నుండి ఎవరైన ఆర్యులైనచో ముసల్మానులకు ఏ ఇబ్బంది లేదు. కాని మిర్జా గారి ప్రసంగాలను ఎవరు వినకూడదని అడ్డుకుంటారు. వారు రజి ఇలా తెలిపారు. వాస్తవమేమనగా, మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను గూర్చి వారు తప్పుడు అభిప్రాయాన్ని కల్గియున్నారు. ఒకవేళ ముసల్మానులలో ఎవరైన తమ ధర్మాన్ని మార్చుకున్నచో మనకు బాధ కల్గుతుంది.

మరల వారు ఇలా తెలిపారు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు:

ఆయే దిల్ తూ నీజ్ ఖాతిర్ ఈనాం నిగాయే దార్

కా ఆఖిర్ కునింద్‌దావయే హుబ్బే పైఘంబరం.

(తారీఖే షుద్ధి మల్కానా, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 7, పుట 192)

అనగా ఓ నా మనసా! నీవు వారిని గౌరవించుము. ఎందుకనగా చివరికి వారు కూడ మా ప్రవక్తను అభిమానిస్తున్నాము అని వాగ్దానం చేస్తున్నారు. అందుకే మనకు కూడ వారు ధర్మంను మార్చుకోవడం లేదా మార్గభ్రష్టులు కావడంను చూసినచో బాధించును.

ఒకసారి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఒక వ్యక్తి ఈ విధముగా అడిగారు. నేను మిమ్ములను చాలా ప్రశంసిస్తుంటాను. కాని మీతో ఒక పొరపాటు జరిగింది. ఉలమాలు ఎవరి మాటలు వినరనే విషయం కూడ మీకు తెలుసు కదా!. ఎందుకనగా ఒకవేళ విన్నచో అది వారికి అవమానం అని వారు భావిస్తుంటారు. ఈ విషయం ఫలాన వ్యక్తికి అర్థమైంది కాని ఫలాన ఉలమాకు అర్థం కాలేదని ప్రజలు మాట్లాడకుంటారు. అందుకే వారిని ఒప్పించడానికి ఉన్న పద్ధతి ఏమిటనగా వారి నోటి నుండే ఆ విషయాలను చెప్పించాలి. మీకు మసీహ్ మరణంను గూర్చిన సమస్య అర్థమైనప్పుడు మీరు ప్రముఖ ఉలమాలను విందుకు ఆహ్వానించి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసిఈ విషయాన్ని అనగా క్రైస్తవుల మసీహ్ ప్రాణాలతో ఉన్నాడనే సిద్ధాంతం వలన వారికి చాలా మద్దతు లభిస్తుంది. వారు మనవారిపై ఈ ఆరోపణలు చేసి ఇస్లాంకు ఆలా నష్టాన్ని కల్గిస్తున్నారు అని వారి ముందు ప్రస్తావించ వలసింది. మీ ప్రవక్త మృతి చెందారు, మా ప్రవక్త ఆకాశంపై సజీవంగా ఉన్నారని, అందుకే వారే గొప్పవారిని, పైగా వారే దేవుడని క్రైస్తవులు పలుకుతున్నారు. అందుకు సమాధానం ఇవ్వాలి కదా? అని వారిని అడిగి ఉండాలి. ఆ సమయంలో మీరు విందుకు పిలిచిన ఉలమాలు అప్పుడు అందుకు సమాధానం కూడ మీరే చెప్పండి అని వారు అనేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇలా తెలిపారు. ఇందుకు సమాధానం ఏమిటి? అది కూడ మీరే చెప్పండి అని అడుగుతారు. అప్పుడు మీరు నిజానికి మీ అభిప్రాయాన్నే సరైనదిగా నమ్ముతారు , కాని నా దృష్టిలో ఫలాన సూక్తి ద్వారా హజ్రత్ మసీహ్ మృతి చెందినట్లు నిరూపించ బడుతుంది కదా! అని తెల్పినచో ఉలమాలు వెంటనే ఇది సరైన సమాధానం అని అనేవారు. ఆపై బిస్మిల్లాహ్ అని మీరు ఈ విషయాన్ని ప్రకటించండి మేము కూడ మీకు సహకరిస్తాము అని అనేవారు. ఉలమాలను నచ్చజెప్పడానికి ఈ విధానాన్ని ఆ వ్యక్తి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు తెలిపాడు. మరల ఇలా అన్నాడు. ఆ తరువాత మరల ఈ సమస్యను కూడ ప్రస్తావించవలసింది. హదీస్‌లలో మసీహ్ రెండవసారి వచ్చునని గలదు. కాని మసీహ్ మృతి చెందినచో రెండవ రాకను ఏ విధముగా భావించాలి? అని అడుగవలసింది. అప్పుడు ఎవరో ఒక ఉలమా మీ గురించి మీరే మసీహ్ అని ప్రకటించండి అని సలహా ఇచ్చేవారు. అలా ఉలమాలందరు తమ అంగీకార ముద్రతో మిమ్ములను బలపర్చేవారు అని కూడ అన్నాడు. ఈ సలహాను విన్న తరువాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా అన్నారు:

నేను చేసిన ప్రకటనలు మానవ ప్రేరేపితమైనచో నేను తప్పకుండా అలాగే చేసేవాడిని. కాని ఈ ప్రకటనలు దేవుని ఆదేశం మేరకు చేయబడినవి. దేవుడు ఏ విధముగా నచ్చజెప్పాడో నేను అదే విధముగా ప్రకటించాను.

మోసాలు, ఎత్తుగడలు మానవుని ఎత్తుగడలకు భిన్నముగా ఉంటాయి. దేవుడు ఏర్పాటు చేసిన సమాజాలు ఎన్నడు భయపడవు. ఇది మన పని కాదు. దేవుని పని. అతడే ఈ సందేశాన్ని చేరవేస్తాడు.

(ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 12, పుట 196-197)

సూర్యచంద్రుల గ్రహణాల ఘటన మన జమాఅత్‌లో చాలా ప్రాచుర్యం పొందిన ఘటన. ఈ ఘటనను గూర్చి కూడ బహుశా గుజరాత్‌కు చెందిన ఒక వ్యతిరేక మౌల్వీ పదే పదే ప్రజలతో ఇలా అనేవాడు. మిర్జా గారి ప్రకటననువిని మోస పోకండి. మహ్ది సంకేతాలను గూర్చి హదీస్‌లలో ఎంతో స్పష్టముగా లిఖించబడి ఉన్నదేమనగా, వారి కాలంలో రమజాన్ మాసంలో సూర్య చంద్రులకు గ్రహణం పట్టును. ఈ భవిష్యవాణి పూర్తికానంత వరకు , సూర్య, చంద్రులకు రమజాన్ మాసంలో గ్రహణం పట్టనంత వరకు వారి ప్రకటనను సత్యవంతమైనదిగా నమ్మకండి అని తెలిపేవారు. దైవికముగా జరిగిన ఘటన ఏమిటనగా వారు ప్రాణాలతో ఉండగానే సూర్యచంద్రులకు గ్రహణం పట్టింది. భవిష్యవాణి పూర్తి గావించబడింది. అతని పొరుగునే ఒక అహ్మదీ ఉండేవాడు. అతడే ఈ విషయాన్ని తెలిపాడు. సూర్యుడికి గ్రహణం పట్టడం ప్రారంభమైన విషయం తెలుసుకొని ఆ మౌల్వీ ఆందోళన చెందుతూ తన ఇంటి పైకి ఎక్కి అటు ఇటు నడవసాగాడు. అతడు అటు ఇటు నడుస్తూ "ప్రజలు మార్గభ్రష్టులై పోయారు, ప్రజలు మార్గభ్రష్టులై పోయారు" అని పలుకసాగాడు. పదే పదే అలాగే అనేవాడు. అనగా ఇక ప్రజలు మార్గభ్రష్టులవుతారు. భవిష్యవాణి పూర్తి అయినచో ప్రజలు మిర్జాగారిని విశ్వసించి మార్గదర్శకం పొందుతారని కాని మార్గభ్రష్టులు కారు అని అతడు అర్థం చేసుకోలే పోయాడు. క్రైస్తవులు కూడ పూర్వ గ్రంథాలలో పేర్కొనబడిన సంకేతాలన్ని పూర్తి గావించబడ్డాయి అని విశ్వసించసాగారు. కాని మరోవైపు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రకటనను విని ఈ సమయంలో దైవికముగా ఒక అసత్యుడు ప్రవక్తగా ప్రకటన చేశాడు అని అనేవారు. ముసల్మానులు కూడ ఈ విధముగానే అంటున్నారు. అనగా సంకేతాలన్ని పూర్తి గావించబడ్డాయి. కాని దైవికముగా ఈ సమయంలో ఒక అసత్యుడు ప్రవక్తగా ప్రకటన చేశాడు అని అనేవారు. నేటి ముసల్మానుల పరిస్థితి ఇది. కాని ఆశ్చర్యకరమైన విషయమేమనగా ఇలాంటి అదృష్ట అవకాశం ఒక అసత్యుడికే ఎందుకు లభిస్తుంది. సత్యుడికి ఎందుకు లభించదు?.

(తఫ్సీరే కబీర్, సంపుటి 10, పుట 56)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి గతంను గూర్చి వారు రజి ఇలా తెలిపారు: "ప్రతి చెడు నెమ్మది నెమ్మదిగా పెరుగుతుంది. ఒక వ్యక్తి రాత్రి వేళ సత్యవంతుడై తెల్లవారిన తరువాత చాలా పెద్ద దుర్మార్గుడు మరియు అసత్యం పలుకువాడు కాలేడు. గతంలో మానవుని విషయంలో అబద్ధం పలకనివాడు, ఒక్కసారిగా దేవుని విషయంలో ఎందుకు అబద్ధం అడగలడు." ఉదయం మేల్కొనగానే

“ దాని ప్రకారంగా మనం హ్రజత్ మిర్జా గారిని ప్రకటనకు పూర్వం గల జీవితాన్ని చూడాలి. వారు (అ) ఇక్కడి హిందువులు, సిక్కులు, ముసల్మానులకు మీరు నా గత జీవితంలో ఏమైన ఆరోపణలు చేయగలరా? అని పదే పదే ప్రశ్నలు వేసేవారు. కాని ఎవరు కూడ ముందుకు వచ్చేవారుకాదు. పైగా వారి పవిత్రమైన జీవితాన్ని కొనియాడేవారు. మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ తరువాత కాలంలో బద్ధ శత్రువైనాడు. అతడు కూడ తన సంచికలో వారి (అ) జీవితాన్ని గూర్చి పవిత్రమైనదిగా, ఎలాంటి ఆరోపణలు లేనిదని సాక్ష్యాన్ని ఇస్తూ పొందుపర్చాడు. మిస్టర్ జఫర్ అలీ ఖాన్ గారి తండ్రి తమ పత్రికలో వారి (అ) ప్రారంభ జీవితాన్ని గూర్చి చాలా పవిత్రమైన జీవితం అని ప్రచురించారు. కావున 40 సంవత్సరాల వరకు ఈ జీవితంలో పవిత్రముగా ఉన్న వ్యక్తి  ఏ విధముగా రాత్రికి రాత్రి దుర్మార్గుడు అవుతాడు. మానసిక నిపుణులు కూడ ఈ విషయాన్ని అంగీకరించారు. అనగా సైకిఆర్టిస్టలు, సైకాలజిస్టలు. వారు కూడ ఈ విషయాన్నే తెల్పుచున్నారు. ప్రతి చెడు అలవాటు, చెడు గుణం నెమ్మది నెమ్మదిగా పెరుగుతుంది. ఒక్కసారిగా ఎలాంటి మార్పు చోటు చేసుకోలేదు. కావున పరిశీలించి చూసినచో వారి (అ) జీవితం ఎంత పవిత్రమైనది. ఎంత గోప్పదో అర్థమవుతుంది.

(మియారే సదాఖత్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 6, పుట 60-61)

అల్లాహ్ తాలా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఏ విధముగా సహకరించాడు. అనే విషయాన్ని చూసినచో  వారు రజి ఇలా వ్రాసారు. దేవుని ప్రవక్తకు దేవుని సహాయ సహకారాలు ఎల్లప్పుడు తోడుగా ఉంటాయి.  ఒకవేళ సహాయ సహకారాలు లేనిచో వారు దేవుని ప్రవక్తలు సందేశహరులు కాలేరు.

వారిని నాశనం చేయాలని ప్రజలు దగ్గరికి చేరుకుంటారు. కాని అల్లాహ్ సహాయ సహకరాలు చేరుకొని వారిని విజవంతం చేస్తుంది.  వారి శత్రువుల పన్నాగాలన్ని నీరుగారిపోతుంటాయి. ఈ విధమైన వ్యవహారమే హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శత్రువులకు జరిగింది. వారిని రకరకాలుగా చిత్ర హింసలకు గురి చేయాలని చేశారు. తెలిసిన ప్రజలు హత్య చేయడానికి కూడ సిద్ధ పడ్డారు. కాని వారు తమ సంకల్పాలలో అసఫలీకృతులైనారు.  వారి పై కేసులు పెట్టారు. ఈ క్రమంలోనే మార్టన్ క్లార్క్‌కు చెందిన అసత్య కేసును మోపారు. మిర్జా గారే ఈ పనికి నన్ను నియమించాడు అని ఒక వ్యక్తి వాగ్మూలాం కూడ ఇచ్చాడు. న్యాయమూర్తి వచ్చి మహ్దియత్ మరియు మసీహియ్యత్‌గా ప్రకటన చేసిన వ్యక్తి ఇప్పటి వరకు ఎందుకు పట్టుకోలేదు?, ఇప్పుడు నేను పట్టుకుంటాను అని అనేవాడు. కాని కేసు న్యాయస్థానం ముందుకు రాగానే ఆ న్యాయమూర్తియే ఈ కేసును పరిశీలించినచో అసత్యమని అర్థమవుతుందని అభిప్రాయాన్ని వ్యక్తపరిచేవాడు. పదే పదే అతడు వాగ్మూలాం ఇచ్చేవాడు. చివరికి ఆ వ్యక్తి క్రైస్తవుల నుండి దూరం చేసి పోలిసుల కస్టడిలో ఖైదీ చేయగా అతడు బోరునా ఏడ్చేవాడు. ఆపై నాకు క్రైస్తవులే ఇలా వాగ్మూలాం ఇవ్వమని నేర్పించారు అని అంగీకరించాడు. అల్లాహ్ తాలా అలా ఆ కేసును అసత్య కేసుగా నిరూపించాడు.

హ్రజత్ ముస్లేహ్‌మౌవూద్ రజి ఇలా తెలిపారు: మన జమాఅత్‌లో ఒక ఉత్సాహవంతమైన ముబల్లిఘ్ ఉన్నాడు. వారి పేరు మౌల్వీ ఉమరొద్దీన్ సిల్మా గారు. వీరు తమ ఘటనను ఈ విధముగా తెల్పుచున్నారు. వారు కూడ ఈ ప్రామాణికమునే అనుసరించి అహ్మదీయ్యత్‌ను స్వీకరించారు. వారు ఇలా వినిపించారు. సిమ్లాలో మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్  మరియు మౌల్వీ అబ్దుర్రహ్మాన్  సియాహ్ మరియు మరి కొందరు వ్యక్తులు ఇక నుండి మిర్జా గారి విషయంలో ఎలాంటి విధానంను అనుసరిద్దాం అని చర్చించుకుంటున్నారు. మౌల్వీ అబ్దుర్రహ్మాన్ గారు ఇలా అన్నారు. మిర్జా గారు ఇకపై వాగ్వివాదం చేయనని ప్రకటన చేశారు. కావున మనం వాగ్వివాదం కోసం ప్రకటన చేద్దాం ఒకవేళ మిర్జా గారు ఒప్పుకున్నచో గతంలో మీరు ఎవరితో వాగ్వివాదం చేయనని ప్రకటన చేశారు. కాని ఇప్పుడు ఒప్పుకుంటున్నారు అంటే మిర్జా గారు అబద్ధమాడారు అని ప్రచారం చెద్దాం. ఒకవేళ అంగీకరించినచో మిర్జా గారు ఓడిపోయారని మనం ప్రచారం చేద్ధాం అని సలహాలు ఇచ్చుకుంటున్నారు. అప్పుడు మౌల్వీ ఉమరొద్దీన్ గారు ఇలా అన్నారు. ఇదంత చేయవలసిన అవసరం మనకు ఎందుకు?. నేను నేరుగా వెళ్ళి మిర్జాగారిని హత్య చేస్తాను, సమస్య ముగిసిపోతుంది అని అన్నాను. అందుకు మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ ఇలా అన్నాడు. ఓ యువకుడా! నీకేం తెలుసు ఇవన్నియు జరిగినవి అని అన్నాడు. అప్పుడు మౌల్వీ ఉమరొద్దీన్ మనస్సులో ఒకరిని దేవుడు ఇంతగా కాపాడుకుంటూ వస్తున్నాడంటే అతడు ఖచ్చితముగా దేవుని వ్యక్తియే అనే విషయం నాటుకపోయింది.

ఈ యువకుడు ఇలా ఆలోచించాడు. ఇంతగా అల్లాహ్ తాలా ఒకరిని కాపాడుతున్నాడు. అన్ని రకాలుగా ప్రయత్నించిన కూడ కాపాడబడు తున్నాడు. కావున అతడు దేవుని వ్యక్తియే. ఆ తరువాత వారు వచ్చి బైఅత్ చేశారు. వారు తిరిగి వెళ్ళుచుండగా మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ వారికి స్టేషన్‌లో కలిసాడు. నీవు ఎక్కడికి? అని అడిగాడు. అందుకు వారు నేను ఖాదియాన్‌కు వెళ్ళి బైఅత్ చేసి వస్తున్నాను అని సమాధానం ఇచ్చారు. అప్పుడు  మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ నీవు చాలా దుష్టుడవు. నీ తండ్రికి లేఖ వ్రాస్తాను అని భయపెట్టాడు. అందుకు మౌల్వీ ఉమరొద్దీన్ గారు  ఇది మీ వలనే జరిగింది అని సమాధానం ఇచ్చారు. కావున వ్యతిరేకులు వారిని అనగా అల్లాహ్ ప్రియదాసులను చంపాలని చూశారు, కాని వారు కాపాడబడ్డారు. అల్లాహ్ తాలా వారికి తన నూతన దైవవాణితో  వారికి సహకరించాడు. అన్ని రంగాలలో వారికి గౌరవాన్ని ప్రసాదిస్తాడు.

(మియారే సదాఖత్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 6, పుట 61-62)

మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ గారు మిర్జా గారిని ఈ విధముగా నాశనం చేస్తానని కూడ వాగ్ధానం చేశాడు.

“మౌల్వీ ముహమ్మద్  హుస్సేన్  బటాల్వీ గారు  హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి యవ్వన కాలపు మిత్రుడు. వారి (అ) తో అనుబంధాన్ని పెంచుకున్నాడు.  పదే పదే హుజూర్ (అ) వ్యాసాలను ప్రశంసించేవాడు. వారు హుజూర్ (అ) వాగ్దానం చేసిన వెంటనే ఈ విధముగా ప్రకటించాడు. ” హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాగ్దానం చేసినప్పుడు వారు ఇలా ప్రకటించారు. “ నేనే ఆ వ్యక్తికి ఇంతటి కీర్తి ప్రతిష్టలను సమకూర్చాను. కావున నేనే ఇక ఆ వ్యక్తిని నాశనం చేస్తాను... హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి కొందరు బంధువులు కూడ ఇలా ప్రకటించారు. ఒక విధముగా చూసినచో కొన్ని పత్రికలలో ఈ ప్రకటనను కూడ ప్రకటించారు. ఈ వ్యక్తి దుకాణంను ప్రారంభించాడు. కావున ఇతని వైపు ఎవరు ఆసక్తి కనబర్చకండి. ఇలా వారు ప్రపంచ మొత్తాన్ని తప్పుద్రోవ పట్టించుటకు ప్రయత్నించారు.” హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. “ నాకు తెలివి తేటలు వచ్చిన నాటి విషయం ఇది. భూస్వామ్య వ్యవస్థలో భూస్వామి అనబడే పేరు ప్రతిష్టలు గల హుజూర్ (అ) గారి ఇంట్లో పని చేయుటకు అనేక మంది నిరాకరించేవారు.” అనగా ఇంటి పనులు చేసేవారు, భూస్వామి అయినా కూడ, ఆ ప్రాంతపు భూస్వామి అయినా కూడ హుజూర్ (అ) ఇంట్లో పని చేయుటకు సిద్ధముగా ఉండేవారు కాదు. “ ఇందుకు కారణం మా బంధువులే. మొత్తానికి తమ వారు, పోరుగు వారు అందరు కలసి హుజూర్ (అ)ను  అంతం చేయాలని, వారిని నాశనం చేయాలని ప్రయత్నించారు. కాని అల్లాహ్ తాలా తన దాసునితో ఇలా అన్నాడు. ప్రపంచానికి ఒక భయపెట్టువాడు వచ్చాడు. కాని ప్రపంచీకులు అతనిని స్వీకరించలేదు. కాని అల్లాహ్ అతనిని స్వీకరించును, గొప్ప గొప్ప నిదర్శనాల ద్వారా అతని సత్యాన్ని బహిర్గతం చేయును. ”

ఒక నిస్సహాయుడు, ఒక నిరాధారుడు ఖాదియాన్ వంటి నగరంలో అది కూడ వారంలో ఒక రోజు మాత్రమే తపాల వ్యవస్థ నడుచునట్టి నగరం. ఒక్క ప్రైమరి స్కూల్ కూడ లేని నగరం, ఒక్క రూపాయికి లభించే పిండి కూడ దొరకని నగరంలో నిలబడుతాడు. ఆ వ్యక్తి ఒక మౌల్వీ కూడ కాదు, తరగని ఆస్తుపాస్తులు ఉన్నా వ్యక్తి కూడ కాదు. (నిస్సందేహముగా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక మంచి వంశానికి చెందిన వారు. కాని రాజులు, నవాబుల వలే వారికి ఆస్తులు, అధికారాలు ఉండేవి కావు) వారు నిలబడి ప్రపంచం ముందు ప్రకటన చేస్తారు. “ ఒక వ్యక్తి” మొదటి రోజు దేవుడు నా పేరును  ప్రపంచ అంచుల వరకు చేరవేస్తాడు అని ప్రకటన చేశాడు. హ్రజత్ మసీహ్ మౌవూద్

**అహ్‌దీస్ బోధనలు**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **“ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు.”** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671)

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

**అహ్‌దీస్ బోధనలు**

**“ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణవేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు  అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను.” అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్)

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

అలైహిస్సలాం పేరు ప్రపంచ అంచుల వరకు చేరుకోలేదని నేడు ఎవరైన చెప్పగలరా?.

(ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 1, పుట 324-325)

నేడు మనం చూస్తూనే ఉన్నాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పేరు చేరుకొని ప్రపంచపు అంచుయే లేదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు: "అసత్యుడు నాశనం అవడానికి అతని అసత్యమే చాలును. కాని ఏ పనులైతే అల్లాహ్ తాలా వైభవాన్ని మరియు అతని ప్రవక్తల శుభములను బహిర్గతం చేయడానికి ఆధారం కొరకు బహిర్గతం అవుతాయో, స్వయముగా అల్లాహ్ తాలా తన చేతులతో నాటిన మొక్కలైనవో, వాటిని దేవదూతలు సురక్షితముగా కాపాడుచున్నవో వాటిని ఎవరు నాశనం చేయగలరు?. గుర్తుంచుకోండి. నా పరంపర కేవలం ప్రపంచ ప్రయోజనాలకైనచో " వారు తెల్పినట్లుగా ఇది దుకాణమే అయినచో " ఈ పరంపర పేరు చిరునామ అన్ని నాశనమయ్యేవి. కాని ఒకవేళ అల్లాహ్ తాలా వైపు నుండి అయినచో నిశ్చయముగా అతని వైపు నుండే అయినచో ప్రపంచీకులందరు ఈ పరంపరను వ్యతిరేకించినను ఇది పేరుగుతుంది, వ్యాపిస్తుంది, దేవదూతలు ఈ పరంపరను కాపాడుతారు. " ఇన్షా అల్లాహ్ " ఒకవేళ ఒక్క వ్యక్తి కూడ నాకు తోడుగా లేకున్నను, ఎవ్వరు నాకు సహకరించకున్నను అప్పుడు కూడ ఈ పరంపర విజయం సాధిస్తుందని విశ్వసించుతాను. " ఇన్షా అల్లాహ్.

(మల్ఫూజాత్ సంపుటి 8, పుట 148)

కావున అల్లాహ్ తాలా మనకు బైఅత్ హక్కులను చెల్లించు భాగ్యాన్ని కల్పించుగాకా!. హుజూర్ (అ) సందేశాన్ని ప్రపంచంలో వ్యాపింపజేసి అల్లాహ్ అనుగ్రహాలకు, బహుమతులకు వారసులం అయ్యే అవకాశాన్ని కల్పించుగాకా! అవిధేయులలో చేరకూడదు, విధేయులలో చేరవలెను. అల్లాహ్ తాలా మనకు ఈ భాగ్యాన్ని కల్పించుగాకా!

నేడు నేను ఒక వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్నాను. దీని ప్రకటన చేస్తున్నాను. ఇది కూడ ప్రచారం కొరకు ఏర్పాటు చేయడమైనది. ప్రపంచ నలుమూలల వరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సందేశాన్ని చేరవేయడానికి ఇదొక మార్గం. ఇది కుర్దూస్ భాషకు చెందిన జమాఅత్ వెబ్‌సైట్. ఇస్లాం అహ్మదియ్య కేఆర్‌డి. ఈ వెబ్ సైట్‌ను డాక్టర్ ఇస్మాయిల్ ముహమ్మద్ గారు పర్యవేక్షిస్తుంటారు. వీరితో పాటు ఖుర్దూస్ జమాఅత్‌కు చెందిన సభ్యుల ఒక టీం కూడ ఉంటుంది. ఈ వెబ్‌సైట్ యొక్క ఉద్దేశమేమనగా, కుర్దూస్ భాష తెలిసిన పాఠకులందరికి జమాఅత్ అహ్మదియ్య సిద్ధాంతాలను మొదటి సారిగా తమ భాషలో చదువుకోవడానికి అవకాశాన్ని కల్పించడం. ఈ వెబ్‌సైట్ ప్రాథమికంగా కర్దూస్ భాషలోని సరాని డియాలికెట్ నుఅనుసరించి గలదు. దీనితో పాటు బాదేని డియాలికెట్‌కు చెందిన కొన్ని అంశాలు కూడ ఉన్నాయి. వెబ్‌సైట్‌లో వార్తలు, వ్యాసాలు, తఫ్సీర్‌లు, పుస్తకాలు, జుమా ప్రసంగాలు, వీడియో సెక్షన్‌లు ఉన్నాయి. కుర్దూస్ అనువాద కమిటి సహాయంతో ఈ వెబ్‌సెట్‌లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనేక పుస్తకాలు, ఇతర జమాఅతి పుస్తకాలు, కూడ గలవు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకాలు మరియు హజ్రత్‌ఖలీఫతుల్ స్సాని రజి గారి పుస్తకాలు, మరియు ఇతర జమాఅత్ యొక్క లిటరేచర్స్ అందులో ఇస్లామీ ఉసూల్‌కి ఫిలాసఫి, మసీహ్ హిందుస్తాని, జరూరతుల్ ఇమాం, హఖీఖతుల్ మహ్దీ, దావతుల్ అమీర్, మన్సబే ఖిలాఫత్ వంటివి కూడ గలవు. జుమా తరువాత ఇన్షా అల్లాహ్ ఈ వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తాను. అల్లాహ్ తాలా దీనికి శుభములు కల్పించుగాకా!

అదే విధముగా ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా దుఆలను కొనసాగిస్తూనే ఉండాలని నేను మరల గుర్తుచేస్తున్నాను. అల్లాహ్ తాలా ప్రపంచాన్ని వినాశనం నుండి కాపాడుగాకా! మానవులకు తెలివి తేటలను ప్రసాదించుగాకా! వారు తమ సృష్టికర్తను గుర్తించుదురు గాకా!.

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

పేజి తరువాత)ఉపాధ్యాయులు, ఇతర విద్యావేత్తలు కూడ యుండిరి. స్త్రీ, పురుషులు కూడ యుండిరి. వీరిలో అనేకులు తమ అభిప్రాయములను వ్యక్తపరచిరి. ఒకరిట్లనిరి. అనేక అహ్మదీయులతో నాకు పరిచయం గలదు. ఈ పరిచయం వలన నాకు చాలా వరకు తెలుసని నేను భావించేవాడిని. కాని చెప్పిన వారికి వారిట్లు తెలిపిరి. మీ ఖలీఫా మాటలను విన్న తరువాత ఇంతకు ముందెన్నడు లేని విధముగా నేను ప్రభావితమైతిని. ఇస్లాం గురించి వాస్తవము నాకిప్పుడు సరియైన రీతిలో తెలిసినది. అది హృదయములో దిగెను. ఖిలాఫత్‌తో ముడిపడియున్నందు వల్లనే అల్లాహ్ తాలా శుభములివి.

నేనొక సాధారణ వ్యక్తిని. నా స్థితి గురించి నాకు తెలుసు. నా విశిష్టత ఏమియును లేదు. కాని అల్లాహ్ తాలా ఖిలాఫత్‌ను బలపరచునని, సహకరించునని వాగ్దానము చేసెను. నిశ్చయముగా అల్లాహ్ తాలా నిజమైన వాగ్దానముల వాడు. అతడు సదా ఖిలాఫత్‌ను బలపరచుచు, సహకరించెను. మున్ముందు కూడ చేయుచుండును. ఇన్షాఅల్లాహ్.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కూడ ఇట్లనిరి. ఈ ద్వితీయ శక్తిని అల్లాహ్ స్థాపించెను. దీని బహిర్గత దృశ్యములను మనము చూచుచున్నాము. తమ విశ్వాసములో గట్టిగా యున్నవారు సంకేతములను, సహాయములను చూచుచుందురు. కావున తమ విశ్వాసలమును దృఢపరచుము. అహ్మదియ్య ఖిలాఫత్‌తో తమ బంధమును ఏర్పరచుకొని, ఖిలాఫత్ వరమును పొందువారితో అల్లాహ్ వాగ్దానము చేసిన హక్కును చెల్లించుము. ఇస్లాం మొదటి కాలములో ప్రాపంచికము అధికమైనందున ఖిలాఫత్ వరము వెనక్కి తీసుకోబడెను. ఇప్పుడు ఇన్షాఅల్లాహ్ ఈ శుభమును అల్లాహ్ తాలా కొనసాగించును. కాని ప్రపంచముపై ధర్మమునకు ప్రాధాన్యతనిత్తుమను వాగ్దానమును పూర్తి చేయనివారు దీని నుండి దూరముందురు. ఈ నియమములను పాటించనిచో ఖిలాఫత్ బహుమానముతో అల్లాహ్ తాలా పెట్టిన బహుమానముతో దూరముందురు. ఖిలాఫత్ ద్వారా భయమును శాంతితో మార్చునని అల్లాహ్ వాగ్దానము చేసెను. కాని అల్లాహ్ హక్కును చెల్లించేవారితో వాగ్దానము చేసెను. మొదటి హక్కు - يَعْبُدُوْنَنِيْ నన్ను ఆరాధింతురు. కనుక ఈ వరముతో లబ్ది పొందగోరినచో అల్లాహ్ ఆరాధన హక్కును చెల్లించుము. తమ ఐదు పూటల నమాజుల హక్కులను చెల్లించుము. గొప్ప రీతిలో చెల్లించు వైపు దృష్టి సారించుము. మరల ఇట్లనెను. - لَا يُشْرِكُوْنَ بِيْ شَيْـًٔا దేనిని నాకు భాగస్వామిగా చేయరు.

ఈ ప్రపంచములో ఒక వైపు మానవుని వివిధ ప్రాధాన్యతాంశములు గలవు, ఈ అభివృద్ధి చెందిన దేశములలో ప్రత్యేకముగా ఇహలోక పరుగు ఏర్పడినది. ఈ ఇహలోక వస్తువులకు కొందరు అల్లాహ్ తాలా కంటే ఎక్కువ ప్రాధాన్యతనివ్వడం మొదలు పెట్టిరి లేదా ఇచ్చుచున్నారు. ఇహలోక లబ్ది పొందుటకు తప్పుడు, అసత్యముతో సహకారము తీసుకుంటున్నారు. ఇది కూడ ఒక రకమైన అన్యారాధనే. ఇటువంటి వ్యక్తులు ఖిలాఫత్ నుండి సరిగ్గా ప్రయోజనము పొందలేరు. ప్రచారము పొందుచున్న ఒక మిత్రుడు ఇక్కడ జర్మనీ నుండి ఉత్తరం వ్రాసెను. అతడు అన్ని విషయములతో పాటు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమును ఒప్పుకున్నాడు, బైఅత్ చేసి తమ జమాఅత్‌లో చేరమని ఆ వ్యక్తి తన మిత్రునితో అన్నప్పుడు అతడిట్లనెను. నాకు అహ్మదీయులు తెలుసు. నా చుట్టు ప్రక్కల యున్న, నా సన్నిహితులైన కొందరు పన్ను దొంగలింతురు, అబద్ధమాడుదురు, ఇతర తప్పుడు పనులలో కూడ నిమగ్నమైయున్నారు. కాని నేను ఈ తప్పుడు పనులన్నిటిని చేయను. నేను పన్ను కూడ పూర్తిగా చెల్లింతును, ట్యాక్సి నడిపినచో దాని డబ్బులు కూడ మొత్తం చెల్లింతును. కనుక నేనెట్లు వారిలో చేరను. నేను వారి కంటే ఉత్తముడను. మీ విశ్వాసములను నేను విశ్వసింతును. ఇతని ఈ సమాధానము సరికాదు. అల్లాహ్ తాలా అతని ప్రవక్త ఆదేశమును నమ్మనందున ఇతడు స్వయముగా నిందుతుడైనాడు. మీ ముందు వాస్తవము వచ్చినను కొందరు వ్యక్తులను చూచి దానినెందుకు నిరాకరించితిరి. నీకివ్వబడిన నా ఆజ్ఞను ఎందుకు నమ్మలేదని అల్లాహ్ అనును. కాని


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

ఇటువంటి అహ్మదీయులు తమ తప్పుడు పద్ధతుల వలన రెట్టింపు పాపమునకు పాల్పడుచున్నారు. తాము కూడ అల్లాహ్ తాలా శుభములతో దూరముందురు, దూరముంటున్నారు, ఇతరులను కూడ దూరము చేయుచున్నారు. ఇటువంటి వ్యక్తుల గురించి వీరు మావారనిపించుకొని మమ్ములను అపనిందకు గురి చేయువారని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను అపనిందకు గురిచేసే వ్యక్తులు వారు జారీ చేసిన ఖిలాఫత్ ప్రయోజనము నుండి ఎలా భాగము పొందగలరు. కనుక ఇటువంటి వ్యక్తులు తమ ఆత్మపరిశీలన చేసుకోవలసిన అవసరమున్నది. ఇదే విధముగా మీ పనులలో యున్న శుభము లేదా అల్లాహ్ తాలా మీకు పని చేయుటకు అనుగ్రహించుచున్నది ఖిలాఫత్‌తో ముడిపడియున్నందుకేనని నేను పనిచేయువారికి, హోదాదారులకు కూడ చెప్పదలచితిని. దీని నుండి విడిపోయి ఎవరు కూడ దమ్మిడి పని చేయలేరు. కొన్ని పనుల మంచి ఫలితాలను ప్రాపంచిక విద్య, వివేకము, ప్రయతము వలన అని ఎవరైనా భావించినచో ఇది అతని ఊహ మాత్రమేనని గమనించవలెను. ధర్మము పేరున చేయబడు పని ఖిలాఫత్ నుండి దూరమై చేసినచో ఇసుమంత కూడ శుభము కలుగదు. విడిపోయిన వారు ఫలితము చవిచూసినారని నేనింతకు ముందే చెప్పినాను. ప్రతి రోజు వారి సంఖ్య తగ్గుచున్నది. వారి కేంద్రీకము అంతమగుచున్నది. వారి వ్యవస్థ నిర్జీవమైపోతున్నది. ఖిలాఫత్‌లో గల ప్రేమ, విధేయత ఈ అల్లాహ్ శుభములను ఆకర్షించుచున్నది, మంచి ఫలితములు వెలువడుచ్చునవి. ఇది అల్లాహ్ స్థాపించిన వ్యవస్థ అయినందున ధార్మిక ప్రగతి కొరకు ప్రతి కృషిని ఖిలాఫత్‌తో జోడించెను.

ఎవరేని పదవిదారునిలో గర్వము, అహంకారము వచ్చినచో అతడు క్షమాపణ వైపు దృష్టి సారించవలెను. అహ్మదియ్య జమాఅత్ అభివృద్ధిలో ఉలమాల విద్య పని చేయడం లేదు, వివేకుల వివేకము పని చేయడం లేదు, ప్రాపంచిక విద్వాంతుల విద్య, నైపుణ్యము పని చేయడం లేదు. ధార్మిక విద్య కలిగిన, వివేకుని వివేకము, ప్రాపంచిక విద్యావంతుని విద్య, నిపుణుల నైపుణ్యము జమాఅత్ కార్యములలో అసాధారణ ఫలితములకు కారణమైనచో అది కేవలము అల్లాహ్ అనుగ్రహము, ఖిలాఫత్‌తో సంబంధము కలిగియున్నందుకే అగుచున్నది. ఈ సంబంధము కలిగియున్నవారితో ఆ ఫలితముల గూర్చి అల్లాహ్ వాగ్దానము కలదు, అందుకే అతడు అనుగ్రహించుచున్నాడు. ప్రాపంచికులలో, ప్రాపంచికములో నిస్సందేహముగా విద్య, వివేకము, నైపుణ్యము పనికి వచ్చును. కాని జమాఅత్‌లో యున్నవారు ప్రత్యేకముగా జమాఅత్ కార్యములలో ఉత్తమ ఫలితముల కొరకు తమను తాము ఖిలాఫత్ విధేయులుగా చేసుకోవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను క్రొత్తగా విశ్వసించిన నవయువకులు, పిల్లలు, సరియైన అవగాహన లేని వారిని ఖిలాఫత్‌తో మంచి సంబంధము ఏర్పరచి, వారికి సరియైన విషయము తెలుపుట విద్యావంతుల బాధ్యత. ఇదే విధముగా పదవిదారులు కూడ బాధ్యులే. కొందరు హోదాదారులు ఎన్నికై హోదాలు పొందుదురు కాని ధర్మము గురించి ఏమాత్రం అవగాహన యుండదు. వారు తమ పదవిని కూడ ప్రాపంచిక పదవిగా భావింతురు. నా దగ్గర ఫలానా పదవి యున్నదని నా ముందు కొందరు అన్నప్పుడు సదా వారిని నేనిట్లందును. పదవి అనకుము, సేవ అనుము, ధార్మిక సేవ చేయు అనుగ్రహము అల్లాహ్ కలిగించినచో ధార్మిక విద్యను కూడ పెంచుకొనుటకు ప్రయత్నించుము. తమ విధేయత, విశ్వసనీయతను పెంచుము. తమ నిస్వార్థతను కూడ పెంచుకొనుము. ఖిలాఫత్‌తో తమ బంధమును కూడ పెంచుము. మేము హోదాదారులమని తమ ప్రాముఖ్యత గురించి చెప్పే హోదాదారులు కూడ యున్నారు. కాని సం॥లో ఒక సారి ఖిలాఫత్ దినోత్సవము నిర్వహించి మేము కర్తవ్యమును పూర్తి చేసినామని భావింతురు. నేనింతకు ముందు కూడ హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు సూచన ద్వారా ఖిలాఫత్‌తో సంబంధము కలగియుండాలని ఎంత శ్రద్ధ చూపాలో అంత చూపరని చెప్పియుంటిని. ఇప్పుడు నేను చెప్పిన తరువాత సభలలో ఉపన్యాసములైతే మొదలైనవి. కాని వర్తమాన ఖలీఫా ప్రవచనములను వినుము. వాటిని ఆచరించుటకు కృషి చేయుము. ఖిలాఫత్‌తో తమ బంధమును పెంచుమను విషయమును గట్టిగా సూచించవలసిన అవసరమున్నది. ఈ విషయమును గ్రహించు ప్రజలు తమ స్థితులలో కూడ అసాధారణ మార్పు గమనించుచున్నారు.

గత కొద్ది రోజుల క్రితం కెనడా నుండి వంద, అమెరికా నుండి రెండు వందల వివిధ వయస్సులైన యువకులు నాతో సమావేశమగుటకు లండన్ వచ్చిరి. వారిలో క్రొత్తగా బైఅత్ చేసినవారు కూడ యుండిరి. మూడు రోజులు యుండిరి. ఆ తరువాత వారి అభిప్రాయములు పూర్తిగా భిన్నముగా యుండెను. విచిత్రమైన వినమ్రత, విధేయత వారితో ప్రత్యక్షమగుచుండెను. దానిని చూచి, విని ఆశ్చర్యము కలుగును. తిరిగిపోయిన తరువాత కూడ వారీ విషయములను తెలిపిరి, తమ స్థితుల మార్పును వ్యక్తపరచిరి. మేము నమాజులను క్రమం తప్పకుండా సలుపుతామని ప్రతిజ్ఞ చేసిరి. జమాఅత్‌తో సంబంధమును నిర్విరామంగా కొనసాగింతుమని ప్రతిజ్ఞ చేసిరి. ఖిలాఫత్‌తో తమ బంధమును పెంచుతూ పోతామని ప్రతిజ్ఞ చేసిరి. ఇంతకు ముందు వారికి ఖిలాఫత్ గురించి ఇంతగా చెప్పబడలేదు, వారికి ఇంత అనుభవము కూడ లేకుండెను. నిస్సందేహముగా భేటి అవడంతో ఇరు వైపుల నుండి ప్రేమానురాగ ఒక ప్రత్యేక భావము ఏర్పడును. కాని వివిధ సంఘటనల ఆధారముగా ఖిలాఫత్ ప్రాముఖ్యతను అడపా దడపా జమాఅత్‌లో విద్యావంతులు, హోదాదారులు ప్రస్తావించుచుండవలెను. తద్వారా విశ్వాసములలో మరింత దృఢత్వము, కాంతి ఏర్పడును. హోదాదారులు ఖిలాఫత్ ప్రతినిధుల మాటున తమ ప్రాముఖ్యతను మాత్రం వ్యక్తపరచదలతురు. ఎక్కడ హోదాదారుడు నిలబడినా నేను ఖిలాఫత్ ప్రతినిధినని అనును. ఈ పదవిదారులలో పురుషులు కూడ యున్నారు, లజ్న అధ్యక్షురాల్లు కూడ యున్నారు, పదవిదారులు కూడ యున్నారు. కాని ఖిలాఫత్‌తో బంధమును మనసులలో వేయవలసిన విధముగా వారు వేయలేదు. ఈ పదవిదారులు ఖిలాఫత్ ప్రాముఖ్యత, బంధమును దృఢపరచినచో ఆయా పదివిదారుల ప్రాధాన్యత దానంతట అదే పెరగును. ఇది విద్యావంతుల బాధ్యత. వర్తమాన ఖలీఫాకు గట్టి సహాయకులగుట మురబ్బీల, పదవిదారుల, ధార్మిక విద్య కలిగిన వారందరి బాధ్యత. తమ కర్మలను వర్తమాన ఖలీఫాకనుగుణముగా చేసుకొనుము. ఇతరులకు కూడ సూచించుము. ఒక్క సారి చెప్పగానే పని ముగిసినదని భావించుట పొరపాటు. ఈ ఉపదేశము, బంధ వ్యక్తమును పదే పదే ప్రస్తావించవలెను.

ఈ విషయము గురించి ఒక ఖుత్బాలో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు మురబ్బీలకు, విద్యావంతులకు చాలా ముఖ్యమైన ఉపదేశము చేసిరి. వారిట్లనిరి. మత వ్యాకులత, సంస్థ బాధ యున్న విశ్వాసుడు, దైవ సంస్థ మంచి పేరుతో ప్రపంచములో కొనసాగాలని ఆశించు వ్యక్తి, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలములో ఇస్లాంనకు గల గౌరవము మరల రావాలని, ఈ కార్యము కొరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రయత్నములు వృధా కాకూడదని, అసఫలం కాకూడదని, ఆలోచనపరంగా కూడ జమాఅత్ సవరణ జరగవలెనని భావించినచో ఖలీఫాకు దివారాత్రులు సహకరించుట అతని కర్తవ్యము. వివాహ సందర్భమున ఖర్జూరములు పడునని తమ జోళీలను పరచినట్లు (కొన్ని ప్రాంతములలో ఖర్జూరములు పంచే ఆచారముండును, అప్పుడు ప్రజలు తమ జోళీలను పరచుదురు) జమాఅత్ సవరణ గురించి ఖలీఫా ఏదైనా చెప్పినచో దానిని వినుము, జమాఅత్ సభ్యుల ముందు దానిని ప్రస్తావించుము. బుద్ధిహీనుడైన వ్యక్తి కూడ అర్థము చేసుకొని ధర్మమును సరియైన రీతిలో ఆచరించు విధముగా పదే పదే ప్రస్తావించుము.

ఖిలాఫత్ ప్రవచనములను వినుటయే కాక ఆచిరించు అనుగ్రహము జమాఅత్ సభ్యులకు, విద్యావంతులకు, పదవిదారులకు కూడ అల్లాహ్ కలిగించుగాక! ఖిలాఫత్ రోజున మాత్రమే విశ్వసనీయత, వినమ్రతను వ్యక్తపరచి, ఖిలాఫత్ శుభాకాంక్షలు తెలుపుకొని తమ కర్తవ్యము పూర్తి అయినదని భావించు వారు కాకూడదు. అల్లాహ్ ఆశయము మేరకు మనము ఖిలాఫత్ బహుమానమును రక్షించువారమగునట్లు అల్లాహ్ చేయు గాక! (ఆమీన్)

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ అభిలాషి: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 19 MAY 2022 Issue No. 20.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

## దైవ సామీప్య పద్ధతి: -

నిజమైన పుణ్యము అల్లాహ్ ఉనికిలోనే గలదు, అతని వైపు నుండే పుణ్యము వచ్చునను విషయ జ్ఞానము అల్లాహ్‌ను పొందుటకు అవసరమని స్పష్టము చేసిరి. అల్లాహ్ బోధనను పాటించుటతో అది లభించును. ఫలితముగా దైవ బహుమతులు, అతని సామీప్యము కలుగును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి.

“అల్లాహ్ తప్ప సంపూర్ణముగా మరెవ్వరు పుణ్యులు కాదు. అన్ని ఉత్తమ ప్రవర్తనలు, పుణ్యములన్నియు అతనితోనే నిరూపితమైనవి. ఎవరైనా తన మనస్సు, కోరికను అంతము చేసి ఆ సర్వ మేలు గల ఉనికి నుండి సామీప్యము పొందునో అంతే దైవ ప్రవర్తనలు అతని మనస్సుపై ప్రకాశించును”.

(అనగా ఎవరైనా ఎంత వరకు తన మనస్సు, కోరికను అనగా అభిలాష, ఇష్టమును వీడి అల్లాహ్ సామీప్యమును పొందుటకు కృషి చేయునో అంతే అతనికి అతని సామీప్యము లభించును. దైవ ప్రవర్తనలు అతనిపై ప్రకాశించును. మానవుడు తన మనస్సును త్యజించి, మానవుడు తన ఇష్టములను వదిలి, అల్లాహ్‌లో లీనమగుటకు ప్రయత్నించినప్పుడు ఫలితముగా అల్లాహ్ సత్‌ప్రవర్తనలు, అల్లాహ్ లక్షణములకు ప్రతిరూపముగా మానవుడు మారును. ఎంత ఎక్కువ అల్లాహ్ రంగులో మునిగిపోవునో అంతే అల్లాహ్ ఆజ్ఞలను పాటించు అనుగ్రహము లభించును. దిన దినము పెరిగిపోవును.)

“కావున దాసునికి లభించు విశిష్టతలు, స్వచ్ఛమైన నడవడి దైవ సామీప్యముతోనే లభించును. సృష్టి తనంతట తాను శూన్యమైనందున ఇటులనే జరగవలసి యుండెను. పవిత్ర ఖురాన్‌ను పూర్తిగా అనుసరించిన వారి హృదయాల పైనే దైవ ఉన్నత ప్రవర్తనల కాంతి పడును”.

పవిత్ర ఖురాన్‌ను సంపూర్ణ రీతిలో అనుసరించిన వారి హృదయాలపైనే అల్లాహ్ ఉన్నత ప్రవర్తనల కాంతి ప్రకాశించును.

మరల ఇట్లనిరి. “నిజమైన అనుభవము ద్వారా తెలియునదేమనగా స్వచ్ఛమైన చెలిమ, ఆధ్యాత్మిక ఉత్సాహము, ప్రేమతో నిండిన ఉద్రేకము నుండి వెలువడే గొప్ప ప్రవర్తనల ఉదాహరణ ప్రపంచములో మరెక్కడా కనిపించదు. నిస్సందేహముగా నోటితో ప్రతి ఒక్కరు ప్రకటన చేయవచ్చును. అనవసరమైన మాటలు ప్రతి ఒక్కరు మాట్లాడవచ్చును. కాని నిజమైన అనుభవమునకు చెందిన ఇరుకైన ద్వారము నుండి సురక్షితముగా బయటపడేవారు వీరు మాత్రమే. ఇతరులు పలు ఉత్తమ ప్రవర్తనలు చూపినను వారు కృత్రిమంగా, అసహజముగా చూపుతురు. ...” (అల్లాహ్ లక్షణములను అలవర్చుకొనుటకు ప్రయత్నించు వాడు, పవిత్ర ఖురాన్ ఆజ్ఞలను పాటించుటకు కృషి చేయువానితోటే ఇటువంటి ప్రవర్తనలు వెలువడును. ఇతర ప్రపంచము అనగా ఇతరులు ఉత్తమ ప్రవర్తనలు ప్రదర్శించినను లేదా ప్రదర్శితమైనను అది కృత్రిమ, అసహజము, నటన మాత్రమే అగును.)

ఇట్లనిరి. “తమ మలినమును దాచి పెట్టి, తమ వ్యాధులను దాచి పెట్టి తమ అసత్య నాగరికతను ప్రదర్శింతురు”. (వారిపై నున్న మలినము, త్రుప్పును వారు దాచి పెట్టిరి. సద్గుణములు సహజముగా నుండవు. పైపైన పూత పూయబడి వుండును. కృత్రిమము, నటన వుండును).

ఇట్లనిరి. “తమ అసత్య నాగరికతను ప్రదర్శింతురు”. (వారు సర్వమును దాచిపెట్టుదురు). “...అతి అల్ప విషయములలో వారి నిజస్వరూపము బయట పడును”. (పరీక్ష ఆసన్నమైనప్పుడు, పరీక్షించబడినప్పుడు నిజస్వరూపము బయట పడును. స్వంత వాజ్యములున్నప్పుడు ఏ స్థాయిలో వున్నారో తెలిసిపోవును. అసత్యము, సత్యము, ప్రవర్తనలు అన్ని వెలువడును. ఎంత అబద్ధమున్నదో ఎంత వరకు సత్యమును దాచి పెట్టుచున్నారో తెలిసిపోవును. ప్రవర్తనలు ఎంత వరకు చూపబడుచున్నాయో తెలియును. ఇలా జరగకున్నను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు ఒక ఉదాహరణ ఇట్లు తెలిపిరి. ఒక సారి ఉన్నత చదువులు చదివిన వారి ఒక విందు ఏర్పాటయ్యెను. వారు సమాజములో పెద్దలుగా చెలామని అగుదురు. నేడు నిష్కపటముగా వ్యవహరించవలెనని అక్కడ నిర్ణయించుకొనిరి. ఈ నిష్కపటమేమనగా వారి అభిప్రాయము ప్రకారమే చేయగలిగిన నీచ పనులన్ని అక్కడ చేయబడినవి. ఇటుల వారి నిజస్వరూపము బహిర్గతమయ్యెను.)

ఇట్లనిరి. “గొప్ప ప్రవర్తనలలో తమ ప్రపంచము, తమ సమాజపు ఉత్తమ నిర్వహణను వారు ఇందులోనే చూచినందున కృత్రిమము, నటనను తరచు ప్రదర్శింతురు”. (ఈ కృత్రిమము, నటన, ప్రవర్తనలు ఎందుకు ప్రదర్శించబడును? ఎందుకనగా వారు తమ ప్రపంచము, ప్రాపంచిక విషయాలలో, సమాజములో ఈ విషయములను చూపుట తప్పనిసరి అని వారు భావింతురు. ఇటుల మాకు ప్రయోజనము కలుగునని ప్రదర్శించబడును. అల్లాహ్ ప్రీతిని పొందుటకు కాదు.)

ఇట్లనిరి. “.... ప్రతి చోట తమ అంతర్గత అంశములను అనుసరించినచో సామాజిక లక్ష్యాలలో అవరోధము ఏర్పడును...” (వారి హృదయములలో ప్రవేశించిన మలినము, అంశములను అనుసరించినచో, వాటిని పాటించినచో వారి ప్రాపంచిక కార్యములు కూడ ప్రభావితమగును. వాటిలో అవరోధము ఏర్పడును. కనుక ప్రవర్తనలు స్థిరపరచుటకు కాక స్వార్థము కొరకు ప్రవర్తనలను చూపుదురు. అల్లాహ్ ప్రీతిని పొందుటకు ప్రవర్తనలను పాటించవలెను. ఇతరులకు మేలు కలుగవలెనని ప్రవర్తనలను చూపవలెను.) (వారి ఉద్దేశము ఇది కాదు)

ఇట్లనిరి. “స్వభావపరంగా తమ స్థాయి ప్రకారము వారిలో కూడ సద్గుణముల కొంత స్వభావముండును. కాని అది మనస్సు కోరికల ముళ్ళుల క్రింద దాగి వుండును. మానసిక ఉద్దేశాలు కలుషితము కానిదే అల్లాహ్ కొరకు స్వచ్ఛమైనదిగా వుండదు. కావున అది సంపూర్ణ దశకు చేరుట అసాధ్యము. అల్లాహ్‌కే అంకితమై, స్వచ్ఛమైన రీతిలో యుండిన వారిలోనే ఆ విత్తనము సంపూర్ణ దశకు చేరును. ఇతరుల అభిలాష నుండి పూర్తి ఖాళీగా పొంది వారి మనసులను అల్లాహ్ స్వయాన తన పవిత్ర ప్రవర్తనలతో నింపును...” (వారు ఇదంతయు అల్లాహ్ కొరకు చేయుదురు. ఇతరుల కాలుష్యము అనగా అల్లాహ్ తప్ప ఇతరుల కాలుష్యము నుండి వారు సంపూర్ణముగా పవిత్రులగుదురు. అల్లాహ్ తమ ప్రవర్తనలను వారిలో నింపును.) “......వారు ఎంతగా అతనికి ప్రియులో అంతగా వారి హృదయములో ప్రవర్తనలను ప్రియమైనవిగా చేయును. వారు అల్లాహ్‌లో లీనమైనందున అల్లాహ్ ప్రవర్తనలను ఎంతటి స్థాయిలో పొందుదురనగా వారు అల్లాహ్‌నకు ఒక పరికరమగుదురు. దానితో అతడు తన ప్రవర్తనలను బహిర్గతము చేయును. వారిని దాహము, ఆకలితో పొంది వారికి తన ప్రత్యేక చెలిమతో విలువలతో కూడిన నీరు త్రాగించును.....” (అనగా సద్గుణముల, ఆధ్యాత్మికతతో కూడిన మంచి నీరు త్రాగించును.)

(బరాహీనె అహ్మదియ్య, రూహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 541,542
హాషియా దర్ హాషియా నం. 3)

దైవ సామీప్య పద్ధతి గురించి మరో చోట ఇట్లనిరి.

“అల్లాహ్ మోసమునకు గురి కాదు. అతని ప్రేమలో సహజముగా చేపల వలె ఈదుచు, అతనికే అంకితమై, అతని విధేయతలోనే లీనమగు వారినే అతడు సమీపులుగా చేసుకొనును. కావున ఈ వాక్యము ఒక నిజమైన నిష్టాపరునిది కారాదు.... (దీని గురించి పలు ధర్మముల, వ్యక్తుల అభిప్రాయము). “అనగా అల్లాహ్ తప్ప అందరు మలినము గల వారే, మరెవరు ఎన్నడు పవిత్రము కాలేదు. కాలేదు”.

ఇట్లనిరి. “అనగా అల్లాహ్ తన దాసులను వృధాగా పుట్టించెను. కాదు కాదు నిజమైన రహస్యము, జ్ఞానము ప్రకారము వాస్తవమైన వాక్యము ఇట్లు గలదు. అల్లాహ్ పద్ధతేమనగా తన ప్రేమ కలిగిన వారిని పవిత్రము చేయుచూ వున్నాడు. కాని నిజమైన పవిత్ర, పరిశుద్ధ చెలిమ అల్లాహ్‌యే. ఎవరైతే స్మరణ, ప్రార్థన, ప్రేమతో అతన్ని సదా గుర్తుంచుకొందురో అల్లాహ్ తన లక్షణమును వారిపై వేయును. అల్లాహ్ ఉనికిలో గల స్వచ్ఛమైన దానిని అప్పుడు వారు ఛాయ రూపముగా కొంత భాగము పొందుదురు”.

(సత్ బచన్ రూహాని ఖజాయిన్ సంపుటి 10, పుట 210)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz